R.No.M.3152 Estd. 1930

జమీన్‌రైతు

సంపుటం 15 సంచిక 29 | శుక్రవారం 21—7—44 నెల్లూరు. | వెల 0—1—6.

యుద్ధపురాణం

—వి. యన్. వెంకటనారాయణగారు, యం. ఏ., బి. యి. డి.

- ❊ నార్మండీలో సెంట్‌లో పతనమయింది.
- ❊ ఇటలీలో లెగ్‌హారన్‌ను మనవారు సమీపిస్తున్నారు.
- ❊ జర్మనీ కాంతిదూత ఫ్రాంకో?
- ❊ తూర్పు ప్రషియాలోనికి రష్యన్లు ప్రవేశిస్తున్నారు.
- ❊ మేరియానా దీవ్వంలో జపాను లొట్టపెయ్యి!
- ❊ హూన్నాన్ రాష్ట్రంలో జపానుకు ఓటమి.

—ఇవీ ఈవారవిశేషాలు

రెండవ యుద్ధరంగం

నార్మండీలో మిత్రమండలి సేనలకు విజయం లభించింది. ఇంతవరకు సెంట్‌లో, కేన్‌రంగాలలో యుద్ధం ముమ్మరంగా ఉంది. కేన్ పట్టణం మనవారి వశమైంది. ఇప్పుడు సెంట్‌లో పట్టణంకూడా దృఢంగా మిత్రసేనలచేతికి వచ్చినట్లు వార్తలు వస్తున్నవి. ఇక్కడి యుద్ధం చేస్తూండిన జర్మను దళాలు పట్టణానికి 2½ మైళ్ల దక్షిణంగా వెనుదీసినట్లుగా తెలుస్తున్నది. కాని ప్రతిఘటన మాత్రం చాలాతీవ్రంగాను బలవత్తరంగాను ఉన్నదని చెబుతున్నారు. బ్రిటిష్ సేనలు కనేడియన్ సేనలు కేన్‌కు ఆగ్నేయప్రాంతంలోనూ దక్షిణంగానూ ఉండే జర్మను సైనిక పంక్తి లోనికి, దూసుకొని ప్రవేశిస్తున్నవి. కేన్‌పట్టణానికి ఎదురుగానున్నూ ఆర్నీనదికి దక్షిణంగానున్నూ ఉండే వాసల్‌లెస్ అనేపట్టణం మనవారిచేతికి వచ్చివేసి జర్మను నాశనం సాగిస్తూన్నది, ఇంకా దక్షిణంగానున్నూ ఆగ్నేయంగానున్నూ ఉండే ప్రదేశంలో ప్రబల టాంక్ సంఘర్షణలు జరుగుతూన్నవి. ఈ సెంట్‌లో కేన్‌లపతనముమూలముగా మిత్రసేనలు విశాలప్రదేశంలో టాంక్ యుద్ధాలను జరుపడానికి అవకాశం ఏర్పడింది. ఉభయసేనలూకూడా తమ తమ టాంకుదళాలను సంసిద్ధంగా ఉంచేట్లు చేస్తున్నవనిన్నీ కొన్నాళ్లలోపుగా బహుశా పైసాగా ఉండేట్లు యుద్ధం జరుగుతుందనిన్నీ అనుకొంటున్నారు. ప్రస్తుతం నార్మండీలో మిత్రసేనలు 5 లక్షల సైనికులున్నూ 3000 టాంకులున్నూ ఉన్నవి. ఇంకానిబ్బంది పరపరా జరుగగలదు. నార్మండీపైకూడా రెక్కలబాంబులను జర్మనులు వదలుతూన్నట్లు తెలుస్తున్నది. ఇటలీలోని విమానాశ్రయాల్నుండి మిత్రవిమానాలు మ్యూనిక్ మొదలైన జర్మను పట్టణాలపైన బాంబువర్షాలను కురుపిస్తూన్నవి. ఇటలీలో మిత్రసేనల పురోగమనం మందయానంతో సాగుతూన్నది. అరెజ్జో పట్టణం మనవారివశమైనది. అన్నిమిత్రసేనలున్నూ లెగ్‌హారన్ రేవుపట్టణంపైకి ఎత్తిపోతూన్నవి. ఈ యుద్ధాలవల్ల జర్మనీస్థితి ఏవిధంగామారింది అని తెలుసుకోవచ్చును. అప్పుడే జర్మనీ కాంతిభిక్ష కోరుతుందా ఏమి అనడానికి సూచనలు కనబడుతూన్నవి. జర్మనీకి ఒకప్పటిగాఉండి ఇప్పుడు తాటస్థ్యంలోఉండే స్పెయిన్‌ నియంత జనరల్ ఫ్రాంకో యూరోపులో కాయకష్టలా ప్రయత్నింది శాంతి నెలకొల్పడానికి ప్రయత్నిస్తాను అని ప్రకటించాడు. కామన్సుసభలో ఇంగ్లాండు విదేశాంగ కార్యదర్శి ఈడెన్‌కూడా జర్మనులతో ఒకవేళ రాజీకలిగే సందర్భంలో ఇవ్వవలసిన షరత్తులుకూడా తయారవుతూన్నాయని ప్రకటించాడు. ఈస్థితికి ముఖ్యంగా తూర్పురంగంలో రష్యావిజృంభణమే కారణం.

నివేశనస్థలాల యాలం

రైల్వేరోడ్డు కొత్తకాల్వలమధ్య శ్రీ వేణుగోపాలస్వామివారి భూములు.

మదరాసు హిందూ ధర్మాదాయ సంఘమువారి ఆర్డరు నెం 2476 ది 16—6—44 తేది పుత్తర్వు ప్రకారం క్రింద షెడ్యూలులో వివరింపబడిన మాగాణి య. 7.97 సెంట్లు క్రింద చేర్చిఉదహరించిన వారు యాలం వేయుదురు. ఈ భూములు నెల్లూరు మునిసిపల్ హద్దులలో ఇండ్ల స్థలాలకు అన్నివిధముల శ్రేష్ఠములైయున్నవి. ఇవి నెల్లూరు తూర్పు పాలెం రైలురోడ్డు కొత్తకాల్వల మధ్య నున్నపుంట్టీలకు దక్షిణంగావున్నవి. కొనదలచుకొన్నవారు యాలంకు ముందే స్థలాల చూచిరావచ్చును. యాలంక్రింది షరతులకు లోబడియుండును.

1. మూలపేట శ్రీ వేణుగోపాలస్వామివారి దేవాలయం ఆఫీసులో 9—8—44 తేదిని ఉదయం 9॥30 గంటలకు భూములు బహిరంగ యాలం వేయబడును.

2. భూమి పూర్తి విస్తీర్ణము య. 7—97 సెంట్లు ఒకే నట్టుగా యాలం వేయబడును. యాలంవేయు అధికారికి, ఎక్కువపాట సరియైనదికాదని తోచిన యెడల, అట్టి పాటను అంగీకరింపక పోవుటకు అధికారమున్నది.

3. పాట పెట్టదలచుకొన్నవారు, యాలం అధికారివద్ద రు. 5000/-లు డిపాజిటు చేయవలెను.

4. ఎక్కువపాటలో గెలుపొందిన పాటదారు యాలం విక్రయ మొత్తంలో నాల్గవవంతు వెంటనే అక్కడనే చెల్లించవలెను. కొంవమొత్తం పూర్తిగా యాలంతేదిమొదలు ఒకనెలలోపల కట్టివేయవలెను. చెల్లించక తప్పినయెడల డిపాజిటుమొత్తం చెల్లించిన విక్రయ ధనభాగంయావత్తు గోల్పోయి, ఆమొత్తం దేవాలయానికిచెందును. అతర్వాత మరు యాలంలో తగ్గినమొత్తానికి మొదటి హెచ్చుపాటదారే బాధ్యుడగును. ఈపైకాన్ని అయినద్వారా రాబట్టుకొనుటకు దేవాలయానికి హక్కువున్నది.

5. పాటలోగెలిచి విక్రయించుకొన్నవారే స్టాంపు, రిజిస్ట్రేషను వ గైరా ఖర్చులు భరించుకొనవలెను. అయన స్టాంపుకొని, విక్రయపత్రం వ్రాయించగానే దేవాలయం అధికారి రిజిష్టరుచేసియిచ్చును.

షెడ్యూలు.

నెల్లూరుడిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ నెల్లూరు సబ్‌రిజిస్ట్రారులో చేరిన నెల్లూరుగ్రామంలో తూర్పుపాలెం, రైలురోడ్డు కొత్తకాల్వకు మధ్య నున్నపుంట్టీకి దక్షిణం. నెం 6 రు కోయపట్టా దాఖలా.

సర్వే నెం 1576/519 రు య 2.44 సెంట్లు.
,, 1576/520 రు య 4.40 ,,
,, 1576/526 రు య 1.13 ,,

మొత్తం య 7.97 సెంట్లు.

ఈ పొలముకు చెరువుగుంటవానిచేను అందురు.

20—7—44 మూలపేట, నెల్లూరు

ఎ. సి. సుబ్బారెడ్డి,
మేనేజింగు ట్రస్టీ.
శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం.

క్రిష్ణాలాల్ కంపెనీ ★

స్టాక్సు & షేర్ల వర్తకులు

కార్యాలయం: వైశ్యా ప్రెస్ - నెల్లూరు.

గవర్నమెంటు సెక్యూరిటీలు, బ్యాంకుషేర్లు, కాటనుమిల్లు షేర్లు, కాఫీ, రబ్బరు, టీ, ఎస్టేట్ల షేర్లు మొదలయిన షేరు బ్రోకరు వ్యాపారము జరుపబడును. కావలసినవారు వివరములకు ఆఫీసులో కనుగొనుడు.

రష్యన్ రంగం

రష్యను సేనలు బాల్టిక్ ప్రాంతంలో త్వరిత గమనంతో ముందుకు వస్తూన్నవి. తూర్పు ప్రషియా హద్దునుంచి 45 మైళ్ల దూరంలో ఉండే గ్రొడ్నో పట్టణం రష్యన్ల వశమైంది. కేంద్ర పోలాండుకు పోయేటందుకే అన్ని రైలుమార్గాలకూ రోడ్లకూ ఇది ప్రధాన కేంద్రమున్నూ కీలకమున్నూ. పోలాండు రాజధాని వార్సాను కాపలాకాస్తూండే మూడు ప్రబల దుర్గాలలో యిది మిక్కిలి ఉత్తరంలో ఉంది. మిగతారెండున్నూ బియాలిస్టాక్ అనేదిన్నీ బ్రెస్ట్‌లిటావ్ అనేదిన్నీ. నీమెన్‌నదిపైన గ్రొడ్నో పట్టణంఉంది. ఇక్కడినుంచి లిథ్వేనియా దేశపు యుద్ధపూర్వపు రాజధాని కౌనాస్‌కు 85 మైళ్లు దూరం. వార్సా, విల్నా, లెనిన్‌గ్రాడ్ రైలుమార్గంపైన ముఖ్యమైన రైలుజంక్షను ఈపట్టణం. రష్యను సేనలు ఇప్పుడు నీమెన్‌నదిని గ్రొడ్నోకు పశ్చిమంగాదాటి తూర్పు ప్రషియాకు నేరుగా ఎత్తిపోతున్నారు. ఈ ప్రాంతంలో జర్మను సేనలు త్వరితంగా పంరక్షణ ప్రయత్నాలు చేస్తూన్నరు. ఈయుద్ధంలో రష్యన్లు గుఱ్ఱపుదళాలను ఉపయోగిస్తున్నారు. లాట్వియా పొలిమేరలోని డెవెక్ పట్టణాన్ని పట్టుకొన్న రష్యను సేనలు లాట్వియాలోనికి ఎత్తిపోతున్నవి. వార్సా ముఖద్వారంగాఉండే బ్రెస్ట్‌లిటావ్ పైకిన్ని బియాలిస్టాక్‌పైకిన్నీ రష్యన్ సేనలు పురోగమిస్తున్నవి. ఈరెండు పట్టణాలను కలుపుతూండే రైలుమార్గానికి 15 మైళ్ల దూరంలో రష్యన్‌సేనలున్నవి. ఈ రంగానికి జర్మనులు సేనలను ప్రబలంగా పెంపుచేస్తున్నారు. బ్రెస్ట్‌లిటావ్‌నకు పొలిమేర ప్రాంతాలలో రష్యన్లు ప్రవే

గునుపాటి యానాదిరెడ్డిగారికి ధన్యవాదాలు.

కొత్తూరు గ్రామ కాపురస్తులు శ్రీ గునుపాటి యానాదిరెడ్డిగారు అతి వృద్ధులు, పండితులు, సరసులు. ఇప్పటికి 14 ఏండ్లుగా వారికి మాకు పరిచయము. వారికి నాయందువాత్సల్యముకూడా. ఇప్పటికి 4 ఏండ్లుగా వారిని ప్రార్థించగా మొన్న మొన్న వారి గ్రంథాలయములోని 25 అపూర్వ గ్రంథ రాజములను మా కిచ్చినందుకు వారికి మా కృతజ్ఞతా పూర్వకవందనములు.

సంపాదకులు,
సంస్కృత గ్రంథమండలి
పెరంబూరు, మద్రాసు,

కిందారనిన్నీ ఆ పట్టణానికి 10 మైళ్లు ఈశాన్యంగా ఉండే జబింకా అనే రైలుస్టేషను వారి వశమయిందనిన్నీ రూఢిగా తెలుస్తున్నది. ఇక జర్మనులు శాంతి కోసరం యత్నిస్తారంటే పిలంకారంటామా? ఇదీకాకుండా ఉక్రైన్ రంగంలోనుంచి రష్యన్లు లోవ్ పట్టణంపైకి పోతున్నారని కూడా తెలుస్తున్నది. ఇక జర్మను హద్దులకు వచ్చారన్నమాటే. టర్కీ ఇప్పుడు మిత్రమండలిపైపు చేరవచ్చునని ఈ విషయంలో రష్యన్లు బోరపడేనుకొని ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది.

జపాను యుద్ధం

జపానువారికి పసిఫిక్ రంగంలో పరాజయాలు జరిగి మేరియానా ద్వీపసముదాయంలో అమెరికన్‌లంతే సైదేయి అన్నట్లు అప్పుడు జపాను ప్రధాని టోజో చేసిన ప్రకటనవల్లనే తెలుస్తూన్నది. జపాను సైన్యములో అధికారుల మార్పుకూడా జరుగుతూంది. టోజో సైనిక ప్రధాన ఉద్యోగాన్ని వదలుకొన్నారు. ఉత్తర పసిఫిక్‌సముద్రంలో జపానుకు ఈశాన్యంగా ఉండే కూరైల్ ద్వీపాలను పట్టుకొనేనందుకు అమెరికనులు ప్రయత్నిస్తున్నారని అందుకు ప్రారంభదశగా ఇక్కడ సమ్మర్‌సెట్ల ఒక్కటి వైమానికదాడులు తీవ్రంగా చేస్తున్నారని తెలుస్తున్నది.

గువాం, రోటాద్వీపాలపైబాంబులవర్షంపడుతూన్నది. ఈవిధంగా చేయడంవల్ల అమెరికా సేనలు మేరియానా ద్వీపంలోని జపానువారిని అసహాయులను చేస్తున్నారు. సైపాన్‌ద్వీపంలో అమెరికా పురోగమనం సాగుతున్నది. సైపానుకు 2 మైళ్ల ఉత్తరంగా ఉండే మనియగస్కా ద్వీపంలో అమెరికన్లు దిగారు. సైపాన్‌యుద్ధంలో 16 వేలకుపైగా జపానీయులు చంపబడ్డారు. సైపాన్ మనవారికి వశమవడంవల్ల జపానువారికి దక్షిణసముద్రాలలో ఉండే కేంద్ర పట్టణాలకు ద్వీపాలకూ సరఫరాలు అందడానికి వీలులేకపోతున్నది. న్యూగినీలో అమెరికా సేనలు జపానువారిని చుట్టుముట్టినారు. జపాను సేనలస్థితి నిస్సహాయంగా ఉన్నది. ఇంతకుముందు మేమువ్రాసినట్లుగా చైనావారు గతకొన్నియుద్ధాలలో ప్రవీణతకలవారు. కాబట్టి హూన్నాన్‌రాష్ట్రంలోని జపానుదళాలను దరిమి వేస్తున్నారు. పోయినవారం నిరాశాపూరితంగా చైనావార్తలు వినిపిస్తుండినవి. కాంటనుకు 280 మైళ్ల వాయవ్యంగా ఉండే హెంగ్యాంగ్ యుద్ధంలో జపానువారు ఓడిపోయ్యారు. కాంటనునుంచి ఉత్తరంగా ఎత్తిపోతుండిన జపాను సేనలను యింగ్‌ఉవక్డ చైనీయులు అరికట్టినారు. దక్షిణహూన్నాన్‌లో జపానుకు తీవ్రప్రతిష్టంభన ఏర్పడింది. అదిగాక జపానుసేనలను కొన్నింటిని చైనారంగంలోంచి మంచూరియా రష్యాహద్దు ప్రదేశానికి మార్చినట్లు తెలుస్తున్నది. అంటే రష్యాపై అనుమానం పుట్టిందన్నమాట. లేకపోతే విజయవంతంగా సాగుతుండే చైనాలోని జపాను సేనల రవాణాకు అర్థంలేదు. అస్సాంలో జపాను సేనలు పలాయనసూత్రం అవలంభిస్తున్నవి. బిషెన్‌పూర్ దక్షిణంగా జపాను సేనలు పారిపోతున్నవి. ఇంఫాల్ - దిమాపూర్‌రోడ్డు సురక్షితంగా ఏర్పడడంవల్ల మనసేనలకు సరఫరా సరిగాఅంది యుద్ధం అనుకూలంగా జరుగుతూంది. పాలెల్‌దగ్గర యుద్ధం విషమంగాఉంది. మిదినారంగంలో యుద్ధం మెల్లగా జరుగుతున్నది. అస్సాంనుండి జపానువారిని తరిమివేయడానికి కర్యేఖర్పులు మనసేనలే భరించవలసివస్తుందని తీర్మానమయింది.

జమీన్ రైతు
21—7—44

కొత్త యిర్రిగేషన్ చట్టం.

ఈ చట్టంబుట్టి ఒకసంవత్సరం కావస్తున్నది. దీనితో జమీన్ రైతుల నీటివసతుల బాధలన్నీ తొలగిపోతవని అందరూ అనుకున్నారు. కాని ప్రభుత్వంకుదిచేతోచట్టాన్ని నిస్సత్తువ చేస్తుంది. మొదవచేత్తో దానివేగాన్ని కట్లేంబట్టి అవుతున్నది.

ఈయాట యీనాటిదిగాదు. 1908 ఎస్టేట్సు ల్యాండుఆక్టు సృష్టినుండిగూడజరుగుచున్నదే. ఇదివరకుగూడా ఎస్టేట్సులాండుఆక్టు సెక్షన్ లో నీటివసతులు బాగుచేయించు కోవడానికి అవకాశంవున్నది. కాని ఎక్కడా అది ఆచరణ సాధ్యమైన కార్యాచరణమాత్రం అగుపడదు. కారణం: ఎప్పుడు చట్టప్రకారం రైతు కోర్టుకు పిటీషన్ పెడతాడో ఆరైతు ఎస్టేటువారి అవిధేయ లిస్టులో చేర్చబడతాడు. ఇక పాతవిక్రీలన్నీ ఒకసారిగా బయలుదేరుతై. ఎస్టేటుదయాధర్మం మీద యివ్వవలసిన రెమీషన్ వగయిరా సదుపాయాలు తొలగించడం, మున్నగు చర్యలన్నీ జరుపబడతవి. కావున్నే ఏ యెస్టేటులోనూ రైతులు చట్టప్రకారం నీటివసతుల రిపేరుకు చర్యబుచ్చుకోరు. అథవా ఎవరన్నా పూనుకున్నా అట్టిచర్య పైఅధికార్లవక్రదృష్టిని పారించి అట్టిది సఫలవంతంకాకుండా జేసిన నిదర్శనాలెన్నోగలవు.

మచ్చుకొకటి రెండు:—వెంకటగిరి ఎస్టేటులో శివరాయనిపేట చెరువువిషయమై కలెక్టరు ద్వారా చర్యజరుపబడి కలెక్టరుజేసిన సంకుచిత రాజీకి రైతులువప్పనందున జమీందారు అపేక్షించకపోయినా వారికినోటీసులేదనేకారణంతో కొట్టివేయబడ్డది. వందలాది ఖర్చుబెట్టుకొని రివిన్యూబోర్డువరకు పోయిగూడా చేతులు యూడించుకొని యేమిస్తూ యింటిదారిబట్టారు. అట్లే పున్నేపల్లిచెరువు విషయంలో గూడా జిల్లాకలెక్టరుద్వారా వ్యవహారంనడిచి, కలెక్టరు స్వయంగావచ్చి తనిఖీజేసి చెరువు దుస్థితికి వగచి ఎస్టిమేటు తయారుచేయించికూడా, అదే మాదిరి జమీందారుకు నోటీసులేదనే కుంటిసాకుతో మాసాలతరబడి, బోలెడు ఖర్చులు పెట్టుకొని చేసినశ్రమంతా వృధాఅయింది.

అది పాతచట్టంమాట. ఇప్పుడు ఆవర్షభావంగా, అధికాహారోత్పత్తి కారణంగా, నిమిషాలమీద జరుప సృష్టించిన కొత్త యిర్రిగేషన్ చట్టంమాట ఆలోచిద్దాం. వెంకటగిరి యెస్టేట్లోవున్న సుమారు 700 జలాశయాలు గూడాదుస్థితిలోవున్నవనేదినిర్వివాదాంశం. అందులోకి గతసంవత్సరం అధికవర్షాలకు దక్షిణప్రాంత చెరువులు చాలాభాగం తెగిపోయినవి. చాలామంది ఆర్జీలుయిచ్చుకున్నారు. కాని యీక్షణంవరకు యేమీతెగలేదు.

విచారించబోతే 60 చెరువులవరకు కలెక్టరు ఎస్టిమేట్లు తయారుచేయించాడనీ, ఎస్టేటువారు ఓయిట్సు! యున్నిచెరువులు ఒక్కసారిగా మేము రిపేరు చేయించలేమన్నారనీ, దానిమీద కలెక్టరు సైలెన్సువాలాడనీ తెలుస్తుంది. నాయుడుపేట యిలాకా పున్నేపల్లి వగయిరా గ్రామాల రైతులు రివిన్యూబోర్డుకు గూడా వెళ్లి తమ కష్టసుఖాలు చెప్పుకున్న వచ్చారు. జమీందార్లు ఆధికారి పరుమానాలను

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

వి. ఆర్. కాలేజి

జూలై దాటిపోతున్నా ప్రిన్సిపాల్ విషయం తేలలేదు. నియమించిన ఉపాధ్యాయగణమింకా సమగ్రంగా దిగుమ్మకాలేదు

* * *

పాతవిద్యార్థి సంఘఎన్నికల అభ్యర్థి వంగల్లు కోదండరామరెడ్డిగారిమీద పి. వి. సుబ్బారెడ్డిగారువేసిన దావాలో దావాతీర్మానమయ్యేదాకా ఎలక్షన్ ఆపమని పెట్టిన ఇంజెక్షన్ పిటీషన్ 15 తేది కొట్టివేశారు.

* * *

పాతవిద్యార్థి సంఘఎన్నికలు:: జ్వాలెట్ పేపర్లను భర్తీజేసి 14-8-44 తేదినాటికి పంపవలసియున్నది.

కస్తూరీదేవి విద్యాలయం

ప్రభుత్వామతి వచ్చింది. జూలై 7 తేదినుండి విద్యార్థినుల ఆకర్షణ సాగుతున్నది. 16 తేది ప్రారంభోత్సవమని లగ్నం నిర్ణయమైంది. అమ్మాన్నా మినార్థమ సతిగారు ప్రారంభోత్సవం జరపడానికి అనుమతించింది. ఆహ్వానాలు పంపబడినవి.

కాని విద్యాలయభవనంలో కాపురమున్న జిల్లా డాక్టరు నేను కదలనుఅని పన్నావేసి కూర్చున్నాడు. చివరకు నచ్చైనయిల్లుచూపితే లేస్తానన్నాడు, యేయిల్లుజూపినా ఏదోఒకవంక, యేదోవకగండం. రామ

దుర్వ్యసనాల పాలుజేసి, రైతుల కవసరమైన నీటివసతుల రిపేరు విషయమొచ్చినప్పుడు చేతులు వెల్లకిలవేయడం అనాదిసాంప్రదాయం. కావున ప్రభుత్వంవారు మామూలు కార్యక్రమాన్నే యీకొత్త యిర్రిగేషన్ చట్టం విషయంలోగూడా అనుసరిస్తే జమీందారీవిధానం జీవించియుండేవరకు రైతులకు గత్యంతరం వుండదు.

కాబట్టి శిథిలమైన జలాశయోద్ధరణకు అవసరమైన మొత్తాన్ని ప్రభుత్వం అప్పుయిచ్చిగాని, లేక జమీందార్లకు పట్టికుయిణం తీసికోవడానికి అవకాశంకల్పించిగాని, తక్షణం జలాశయాల మరామత్తుకు పూనుకోకపోతే అధికాహారోత్పత్తికుంటుబడి తీరాజగానిలో జమీందార్లక్రిందవుండే 3 వ వంతు భూముల పంటలు నేటి ఆపదకు అడ్డురాకపోవడమేగాక ఒకప్పుడు ఆరైతులకుగూడా ప్రభుత్వమే సరుదుబాటుచేయవలసిన దుస్థితి కలుగుతుందేమో?

కావున వెంటనే కొత్త యిర్రిగేషన్ చట్టాన్ని అమల్లోబెట్టి ఒడ్డంకులు తొలగించి జమీందారీగ్రామాల్లో నీటివసతులు వెంటనే రిపేరు చేయించుట, అవకాశమున్నచోట్ల కొత్తవినిర్మింప జేయుట, ప్రభుత్వ కనీసధర్మమని తిరుగా హెచ్చరించుచున్నాము.

స్వీకారం

హైదరాబాదులో శ్రీ గులాం మహమ్మద్ ఖాన్ వాలాగారి సంపాదకత్వమున వెలువడే "మీజాన్" అనే తెలుగు దినపత్రికయొక్క తా. రాగ, రాత్రి, రాజ సంచికలు మాకందినవి. నెల చందా రు. 2—4—0 లు, 3 మాసాల చందా రు. 6—8—0 లు, 6 మాసాలచందా రు. 13—0—0 లు, సంవత్సర చందా రు. 26—0—0 లు. వలయువారు మేనేజర్ "మీజాన్" హైదరాబాద్, (దక్కన్) అని వ్రాయవలెను.

రామ:: అనాధ రెడిశేఖరరు. నెల్లూర్లో యీనాడు యిండ్లకుండేబాధ వర్ణనాతీతం. ఏదైనాకర్మంజాలకొకిల్లు దొరికితే అది దొరవారికి పనికిరాదు, ఇంతా కార్యాభర్తయిద్దరు. అంటే రెండుప్రాణులు. కాని యేయిల్లు సరిపడదు. ఈప్రశ్నవంటివనెల్లూరంతా లట్టుడికినట్లు ఉడికింది.

ఎట్లయితేనేం 15 తేది సాయింత్రానికి డాక్టరుగారే అతిస్వాంటు సర్దుకుంటేయిల్లు జూచుకొని రామలేచేటట్లు అనుగ్రహించారు. 16 తేది ప్రారంభోత్సవానికి ఆటంకంలేకుండా కాళీజేశారు. ధన్యోస్మి:: అతమాత్రపు అనుగ్రహమే మొదటనూపవుంటే ఎంతోబాగుండేది.

వీరు యింట్లోనుంచి లేవనందున యీసంవత్సరానికి స్కూలు జరుగదని ప్రజల్లో వదంతి ప్రబలింది. అన్నిస్కూళ్ల జూన్ ఆఖరుకే తెరవడం, జూలై 15 వరకు డాక్టరు లేవకపోవడంవల్ల పిల్లలంతా యితరస్కూళ్లకు వెళ్లిపోయినారు. అట్లాపోయినా యీనాడు 60 పిల్లలున్నారు.

యెన్ని ఆటంకాలు కల్పించినా చివరనిముషంలో తానులేచిపోయి విద్యాలయ ప్రారంభానికి నిరాటంకం గల్పించిన డాక్టరుప్రభు దంపతులకు మా ధన్యవాదాలు.

* * *

ప్రధానఉపాధ్యాయురాలుగా నియమించిన శ్రీమతి కె. శీతారాం, యం. ఎ. బి. యి. టి గారు విద్యాలయంలో పాదంబెట్టిపెట్టకముందే నాగపూరు క్షేం కళాశాలలో ఆమెగారికి లెక్చరర్ పదవి లభ్యమైనట్లు టెలిగ్రాంవచ్చినందున ఆమెగారు 16 తేది రాత్రే ఒక వందరూపాయలు విద్యాలయానికి కానుకగా సమర్పించి వెళ్లిపోయింది. కావున శ్రీమతి యం. యల్. జ్ఞానమ్మనాయుడుగారే యిప్పుడు తాత్కాలికంగా ప్రధానోపాధ్యాయిని పదవికి నియమింపబడ్డారు. ఈమెగారు 12 సం॥ముల అనుభవమున్న విజ్ఞానవతి. ప్రియభాషిణి. చక్కగా పంక్తను నిర్వహించగలప్రజ్ఞాశాలులున్నట్లే ఆమెపంటలో ద్యోతకమౌతుంది.

ఇంకా సంగీతోపాధ్యాయినీ, డ్రాయింగ్, కుట్టుపని ఉపాధ్యాయిని, ఫిజికల్ యిన్‌స్ట్రక్టర్ నియమింపబడవలసియున్నారు.

ఇప్పుడు స్కూలు ప్రశాంత వాతావరణంలో, మనోజ్ఞమైనప్రదేశాన, ఆనందమయంగా సాగుతున్నది. ముందు ముందు యెక్కువ అభివృద్ధికాగలదని సూచనలు కనిపిస్తున్నవి.

కనకమ్మగారు, కొండరుటీవర్లు, విద్యార్థినులు అక్కడే వుంటున్నారు. త్వరలోనే పెద్దనిర్మించి హాస్టలుప్రయత్నంగూడా జరుగనున్నది. విద్యాలయాన్ని భగవంతుడు ఆశీర్వదించుగాక.

కట్టెలు - బొగ్గులు

కొత్త కలెక్టరువచ్చి ఏర్పాట్లు మార్చినతర్వాత సు హోటళ్లలో 11/2 నెల చూచాము. కాని ఏమాత్రము సుగుణం కనిపించకపోగా, బాధ మరీతీవ్రమయింది. ఇదివరకన్నాంటేగూడా యీసమస్య తీవ్రరూపం దాల్చింది. జూలై నెలలో యెండాకాలంలోనే యీదుర్భరపరిస్థితులు ఏర్పడితే, యిక వర్షాకాలమనే కష్టం బరు: అక్టోబరు, నవంబరుమాసాలలో ఏమి తీవ్రబాధ లనుభవించాలనో దేముడికే ఎరుక.

పాత - కొత్త:—పాత హోల్‌సేల్‌డిపో ఎలా తుబడిలేనివాడనీ, కొత్తమహబూబ్‌ఖాసాహెబ్‌కిస్తే యీయన కొండలు పిండిజేస్తాడనీ, లారీలతో తోల్తాడనీ, నెల్లూరునంతా ధాతలస్వర్గం జేస్తాడనీ, కలెక్టరుకు ప్రజలకు దుర్భ్రమకల్పించారు మధ్యవర్తులు. మేముగూడా నిజమేననినమ్మి 11/2 మాసం చల్ల కాయుటకాచేట్లు పరిశీలించాము. కాని 9 కట్టెల డిపోలను 27 గాను, 5 బొగ్గుల డిపోలను 13 గాను పెంచడంతప్ప కొత్తడీలరుచేసిన ఘనకార్యం మరేమీ కనిపించడంలేదు. కాకపోతే రేట్లుపెంచడం వల్ల జనానికి సుమారు 3 వేలలాభం కల్గివుంటాదనిమాత్రం చెప్పవచ్చు. అంతకంటెజరిగిన ఘనకార్యమేమీలేదు. పాతడీలరుకాలంలో 2-0-0 లకు లభిస్తున్న 80 వా. బొగ్గులబస్తా యీనాడు రు 2-6-0 కు పెరిగింది. కాని అనారోగ్యకరమైన బొగ్గులభించేది. యీనాడో: మేలురకంబొగ్గంతా మహబూబ్‌ఖాగారి బసుసర్వీసుకుపోయి అదాస్థరకం పారుంమొహాన కొడుతున్నారని అపవాదం. అన్నట్లు యీదిలోనే ఈనాడు డిపోలకు సప్లయిఅయ్యేబొగ్గు చాలాభాగం దుమ్ము ధూళిగావుంటున్నది. బస్తాకు 0-8-0 లకు పెంచిన ఫలితంకాబోదా? కట్టె సప్లయి చూడబోతే నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుంది. కట్టెలకు పొరుగుబడేబాధ వర్ణనాతీతం. ఒక్కొక్క డిపోలో తీవ్రయుద్ధాలు జరుగుతున్నవి. ఆడవాళ్ళు, పిల్లలు, కట్టెలయుద్ధంలో అరితేరినారు. చాలామందికి గాయాలు, కేకలు చినిగిపోవడాలు, దుర్భాషలు. అప్పటి దాకా అసహ్యంగావుంది. నిన్న నేను కావువీధి కట్టె అడితోవద్ద ఆప్రజకోలాహలం, ఆసంఘర్షణలు చూచాను. నిజంచెప్పాలంటే ఇదేనా సెకండుఫ్రెంటు అనిపించింది. దినదినానికి ఈకట్టెలకరువు పెరుగుతున్నదేకాని తరగడంలేదు.

వెనక మన్నారరావునాయుడుగారికి సర్వసైన్యాధిపత్యమున్నవారు. కాఫీహోటళ్లకుముందు బంతిభోజనాలులేవు. అతికాష్టగూడా పొరగణంతోపాటే కష్టసుఖాలు అనుభవిస్తుండేవారు. ఈనాడో? పారులు ఒక్కొక్కరి పైవుల్లగూడాలేక వదిపోతుంటే కాఫీహోటళ్లకు బండ్లు బండ్లు సప్లయిఅపోతున్నవి. అధికార్ల యిండ్లల్లోకి వాటంతటఅవే చేరిపోతున్నవి. వీటన్నిటిని చూస్తే మన్నారరావునాయుడుగారు పౌరులనుపోషించడానికి యీలాచేస్తున్నారా? లేక కొత్తకలెక్టరుచేసిన ఏర్పాటు జనుకుగిట్టక ఏదట్లన్నా పోనీఅని ఉదాసీనం వహిస్తున్నారా? అని సందేహంకలుగుతున్నది. లేకపోతే పౌరులతిండికంటె కాఫీహోటళ్ల లాభం ప్రధానంగా చూస్తారా?

నెల్లూరుజిల్లా జనాభా.

తాలూకావారి	1931 సం॥ జనాభా ప్రకారం. మహమ్మదీయులు.	క్రైస్తవులు.	అన్నికులాలు కలిసి.	1941 సం॥ జనాభా ప్రకారం. మహమ్మదీయులు.	క్రైస్తవులు.	అన్నికులాలు కలిసి.
ఆత్మకూరు	11162	248	112144	13113	776	120752
దర్శి	6466	13343	98080	7500	16210	113062
గూడూరు	5876	1178	98356	5662	1690	101219
కందుకూరు	8529	8695	175970	9647	10781	187808
కనిగిరి	8574	15486	134395	10241	18587	149752
కావలి	7161	3138	112088	7880	3059	118951
కోవూరు	11711	3243	148090	12841	3124	161312
నెల్లూరు	19619	4981	190534	24220	5683	212945
పొదిలి	4490	11689	75632	6004	14633	86000
పోలూరు	3534	1338	89618	3848	1716	91302
రాపూరు	4630	227	72119	5863	356	82400
ఉదయగిరి	8864	1251	101928	10119	2485	109803
వెంకటగిరి	3078	799	74418	3071	610	81120

క్రైస్తవప్రాబల్యం దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాల్లో ఏలా ప్రాకిపోతున్నదో ఒకమాటు పరిశీలించండి.

కమ్యూనిస్టు, కమ్యూనలిస్టుల కలయిక!

జాబులు : జవాబులు

కాలమిస్ట్

ప్రశ్న: "పాకిస్థాన్ కాంగ్రెసు, కమ్యూనిస్టుదృక్పథముల తారతమ్యం అను శీర్షికక్రింద గత వారము మీరు వ్రాసిన వ్యాసంలో కమ్యూనిస్టు దృక్పథమును మీరు అపార్థం కల్పించారు.

పాకిస్థాన్ సూత్రంమీద కాంగ్రెసు-లీగ్ ఐక్యత కుదుర్చుకొనుటద్వారా జాతీయ ప్రభుత్వమును నిర్మించుకొని, దేశరక్షణ నిర్వహించుకొని, స్వతంత్ర భారత్‌లో స్వతంత్ర పాకిస్థాన్ నిర్మాణం జరగాలనంటున్నారు కమ్యూనిస్టులు. కాన యీ విషయంలో కాంగ్రెసు- కమ్యూనిస్టు దృక్పథాలకు తారతమ్యం లేనట్లే-?"

అని ఒక విలేఖరి వ్రాస్తున్నారు. తనపేరు ప్రకటించవద్దని తెల్పినందున ఆ విలేఖరి పేరు ప్రకటించలేదు. అయినా ఆయనవేసిన ప్రశ్న అతిముఖ్యమైనది కాబట్టిన్నీ, పలుతావుల కమ్యూనిస్టులు తమ పంథానే గాంధీజీ అనుసరించారని చెప్పుకుంటూ ఉండటంవల్లను, యీ ప్రశ్నకు మరీ ప్రాధాన్యత.

ఈ ప్రశ్న వేసినవ్యక్తి కమ్యూనిస్టు అవునో కాదో అనుకోను. కానీ కమ్యూనిస్టుపార్టీ ప్రేరితుడై, యీ ప్రశ్నను వేసినాడని నా తలంపు. ఈప్రశ్నకు నేను యిచ్చే జవాబు, ప్రశ్నించిన వ్యక్తిని విమర్శించడానికి గాక, అతనికి వాస్తవికతను తెలియజెప్పునదిగా వుండాలని, అతని హృదయ పరివర్తనం గల్గించేదిగా వుండాలని వాంఛిస్తున్నాను.

కమ్యూనిస్టుల దృక్పథమంటూ, ప్రశ్నలో గన్పరచిన భాగం వ్రాతలలో సత్యదూరంగాలేదేమో గానీకమ్యూనిస్టు పార్టీ ఆచరణను గమనించితే. గాంధీజీ- కమ్యూనిస్టు దృక్పథాల విభేదం విదితమౌతుంది. పాకిస్థాన్‌పట్ల యిద్దరి విధానాల తుల్యపరీక్ష చేసినా యిది విదితమౌతుంది.

ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నా, కరాచీలీగ్ మహాసభానంతరం పాకిస్థాన్‌మీద ప్రకటనచేస్తూ, "ఇండియాను విభజించి వెళ్లిపోండి" అను నినాదము లేవదీశాడు. మరొక సమయంలో రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారముకు బ్రిటన్ పూనుకొనేట్లయితే, "1935 ఇండియా చట్టంలో విశేషమార్పులు జేయకుండానే ప్రస్తుత పరిపాలనా యంత్రం తారుమారుగాకుండగనే, పాకిస్థాన్ నిర్మించవచ్చు"నన్నాడు.

ఈ రెండు ప్రకటనలను సమన్వయపరచి చదివితే, జిన్నాగారి ఆంతర్యం తెలుస్తుంది. యుద్ధ సమయంలో "బ్రిటిష్ సామ్రాజ్య అధినాథుల అధ్వర్యాన రెండు జాతీయ ప్రభుత్వాలు ఏర్పడాల"ను ఆయన భావం స్పష్టమౌతుంది.

ఇలా రెండు జాతీయ ప్రభుత్వాలు ఏ వాతావరణంలో నిర్మితమౌతున్నాయి అనేది ప్రధానప్రశ్న. "స్వాతంత్ర్య సంపాదనకంటూ కాంగ్రెస్ సాగించే పోరాటం ముసల్మానులను అణగదీయుటకే" అను అపనమ్మకం జిన్నా ప్రబలించిన వాతావరణంలోనే గదా! కావున పై విధంగా ఏర్పడే రెండు జాతీయ ప్రభుత్వాలూ, సోదరత్వంతోగాక, విద్వేషాలతోనే విలసిల్లుతవని ఊహించుట అసమంజసం గాజాలదు. దానిఫలితం "ఆపాన్ దాస్యముకు దగ్గరదారి" అని గతవారమే వివరించాను.

అలాంటి జిన్నాను కమ్యూనిస్టుపార్టీ బలపరచింది. దేశభక్తుడుగా స్త్రీప్రకటించింది. అలాంటి ముస్లింలీగ్‌లో తమ పార్టీ సభ్యులను చేరమంది. అంటే ఆపాలసీని ఆచరణలోఅంగీకరించినట్లైగదా!

ఐతే ముస్లింలీగు "సంపూర్ణ స్వాతంత్ర్య" ఆశయాన్ని అంగీకరించింది అనవచ్చు. దానినే యీనాడు గాంధీజీ, రాజాజీలు అగ్నిపరీక్షతెచ్చారు! జస్టిస్‌పార్టీ, లిబరల్ పార్టీలుగూడ సంపూర్ణ స్వాతంత్ర్యమే అనవచ్చు మాటలతో మభ్యపెట్టేరోజులుగావివి. క్రియలో రుజువు చేసుకోవాలి.

సంపూర్ణ స్వాతంత్ర్యమే తన ఆశయమైతే దానికి క్రియారూపమివ్వని కారణమేమి? తన పాకిస్థాన్ సాధించుటకు గూడ బ్రిటిష్ ప్రభుత్వాన్ని వైదొలగించాలిగదా! అట్టిచో కాంగ్రెస్ పోరాటాన్ని "తమ దాస్యముకు దారితీయునది"గా జిన్నా ప్రకటించవగునా? అలాంటి జిన్నాను, ఆయన పాకిస్తాన్ను కమ్యూనిస్టులు బలపరిచారు. ఆయన లీగులో చేరుతున్నారు. లీగ్‌ను రాజకీయసంస్థ అంటారేగాని గాంధీజీ అన్నట్లు "మత తత్వపూరిత రాజకీయ సంస్థ" అని గుర్తించరు. గాంధీజీ తెల్పినట్లు "భారత స్వాతంత్ర్య నిరోధముకు జిన్నాను (లీగ్‌ను) బ్రిటిష్ ప్రభుత్వం వినియోగించు కుంటున్నద"ని గాంచకపోవటం సమర్థనీయంగాదు. జిన్నా, లీగుల దేశభక్తికిది అగ్నిపరీక్ష. తమ "పాకిస్థాన్" అంగీకరించారు. ఇక స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్‌తో కలవాలి. లేకుంటే లీగుమతసంస్థే అనుమచ్చ తరతరాలకైనా పోజాలదు. ఇక దాన్ని బలపరచే కమ్యూనిస్టుల వక్రమ మార్గావలంబకులే గాజాలరు గదా?

• • •

ప్రశ్న: "విద్యార్థి కాంగ్రెస్ ఆశయాలలో దేశ విచ్ఛిన్నముకు దారితీయు, మత వైషమ్య పూరితమైన పాకిస్తాన్ను వ్యతిరేకించుట అని వుందిగదా! ఈనాడు గాంధీజీ పాకిస్థాన్‌ను అంగీకరించెనే, గాంధీజీని గూడ ప్రతిఘటిస్తారా?" ఈ ప్రశ్నను మరొక విలేఖరి పంపారు. ఆ లేఖ విధానంచూస్తే విద్యార్థి కాంగ్రెసుమీద విషప్రచారంచేయ నుద్యుక్తుడైన వ్యక్తి పంపిన ప్రశ్నగావుంది ఇది! నేనావిధంగా అనుకోవటం పొరబాటేనేమో! లేఖకుడు నేననుకొనుట పొరబాటు అని వ్రాయు లేఖకు నిరీక్షించెద!

విద్యార్థి కాంగ్రెస్ ఆశయంలో ఆ మాటవున్నది నిజమే. ఐతే గాంధీజీని ప్రతిఘటించవలసిన అవసరమేలేదు. పైగా గాంధీజీని మరింతగా బలపరచుటే విద్యార్థి కాంగ్రెస్ పని.

పాకిస్థాన్‌కు విద్యార్థి కాంగ్రెస్ ప్రతికూలంగాదు. మత వైషమ్యాలకు, దేశవిచ్ఛిన్నముకు దారితీయు పాకిస్థాన్‌కే విద్యార్థి కాంగ్రెస్ ప్రతికూలం.

కాంగ్రెసు తీర్మానంలో "ఒకరి నొకరు దోపిడి చేసుకోటానికి వీలులేని అంతర్జాతీయ సమాఖ్య నిర్మితం కావాలని: ప్రపంచ సైన్యం నిర్మాణంగావాలని"వుంది. అట్టి స్వతంత్ర ప్రపంచంలో స్వేచ్ఛా భారత్ నిర్మింపబడి, ఆ స్వతంత్ర భారత్‌లో అధికారమంతా "కష్టించి పనిచేయువర్గాలకే చెందాలని" సూచించింది. ఆ విధంగా కార్మికవర్గ అధికారం విలసిల్లిననాడు "ధనికవాదుల దోపిడి" వుండజాలదు. ఆనాడు జాతీయ వైషమ్యాలకు మూలకారణము నిర్మూలింప బడుతుందన్నమాట! అపుడు దేశము ఎన్ని ఖండాలుగా విభజించినా అది దేశ విచ్ఛిన్నకరంగాజాలదు. దోపిడీవిధానం ఎప్పుడైతే రూపుమాసి, కార్మికవర్గం అధికారంలోకి వస్తారో ఆనాడు మతవైషమ్యాలే వుండవు. కావున ఆనాడు పాకిస్థాన్ ఏవిధంగానూ దేశాపర్థదాయకం గాజాలదు. మతవైషమ్య పూరితమూ గాజాలదు. కావునే ప్రతిఘటన అను ప్రశ్నేరాదు.

ఇక యీ ప్రశ్న యెపుడువస్తుంది? "విభజించి పరిపాలించు" సూత్రంపై బ్రిటన్ యీ దేశంలో అధికారంలో వున్నంతకాలం. అంటే సంపూర్ణ స్వాతంత్ర్యం లేనంతకాలం మన "మతతత్వ రాజకీయ సంఘాలు పూర్తివికాసం పొందలేవు" కావునే విదేశీ పరిపాలకుల హయాంలో విభజన దేశవిచ్ఛిన్నముకు, మత వైషమ్యాలకు దారితీస్తుంది. దీన్నే ప్రతిఘటిస్తారు. దీన్ని గాంధీజీగూడ ప్రతిఘటిస్తారు. ఆయనగూడ "స్వతంత్ర భారత్‌లో స్వతంత్ర పాకిస్థాన్" అంటూ, తాత్కాలికంగా "జాతీయ ప్రభుత్వంలో అందరూ పాల్గొనాలి"అంటూ కలసి పనిచేయుటద్వారా వైషమ్యాలను రూపుమాపగలమను నమ్మకం గల్గివున్నారు. కాన విద్యార్థి కాంగ్రెసే గాంధీజీని మరింతగ బలపరుస్తుంది.

బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు

పతిత ప్రజలు - 7

ఆచార్య రంగాగారి ఆంగ్లగ్రంథముకు

కె. యల్. సింహా అనుసరణ.

ఫాసిస్టు పితామహులే!

1870 నాటినుంచి ప్రపంచపోకడ పాశ్చాత్యప్రముఖులకు తెలియనిదిగాదు! విశాల భూభాగములైన ఆఫ్రికా, ఆసియా ఖండాలలో సామ్రాజ్యాలు ఎట్లా ఏర్పడింది ఆయాఖండాలలో ఆదిమ నివాసులనెల్లా మోసగించిందీ, వారి భూముల నేవిధంగా బలవంతంమీద స్వాధీనపరచుకుందీ, అనాదిగా వస్తూన్న వారి ఆర్థికవిధానము నెట్లు ధ్వంసంచేసిందీ, పారిశ్రామిక యుగమనుపేరుతో స్వయం పోషకమైన వారి ఆర్థిక విధానాన్ని ఎలా ధ్వంసం చేసిందీ- ఇవన్నీపాశ్చాత్య ప్రముఖులకుకూడ తెలియనివిగావు.

ఆసియా, ఆఫ్రికాల ప్రజలను ఏవిధంగా ధ్వంసంచేసిందీ జాగ్రత్తగా పరిశీలించితే నాటి సామ్రాజ్యవాద విధానముకు, యీనాటిఫాసిస్టుక్రౌర్యములకు అత్యంత సామీప్యంవుందని విదితమౌతుంది!

సామ్రాజ్యవాద, ఫాసిస్టువిధానములు రెంటన్నూ యితరుల స్వాతంత్ర్యాన్ని హరించుటలోనూ యితరుల ఆస్తిపాస్తుల హరించుటలోనూ నిమగ్నమయ్యే కార్యక్రమాలలో అందెవేసిన చేతులే! ఇద్దరూగూడ యితరుల హక్కులు, స్వాతంత్ర్యములంటే లక్ష్యపెట్టేవారేగాదు. ఇతర ప్రభుత్వాల వ్యక్తిత్వాన్ని, ప్రజల భావాలను గుర్తించనొల్లరు! ఈనాడు జర్మనేతర జాతులన్నీ పనికిమాలినవంటూ, జర్మన్ ఆధిక్యతంటూ ప్రగల్భా లెట్లాడుచుండెనో, అదే విధంగా 1870లో(సామ్రాజ్యవాద ప్రారంభదశలో) ఆసియా, ఆఫ్రికాలలో మొట్టమొదట అడుగుపెట్టిన తెల్లదొరలు, ఆయాదేశాల ప్రజలను జంతువులుగా తలంచి, అసహ్యించుకుంటూ, నిక్కరా ప్రపంచం అంటే లక్ష్యమయినా లేకుండా "మానవవేట"నే ప్రారంభించారు.

మిస్టర్ టి. కోరి పాశ్చాత్య సామ్రాజ్యోద్భవమును గురించి యిలావ్రాస్తున్నారు.

"బెల్జియంరాజు బ్రస్సెల్స్‌లో రాజాధిరాజులసమావేశం జరిపిన 1876, బ్రిటన్ - ఫ్రాన్సులు పశ్చిమ ఆఫ్రికా భూ విభజన సంధిపత్రంపై సంతకంచేసిన 1898 మధ్యకాలంలో ఖండఖండాలను, తెల్లదొరలే భాగాలు పంచుకొన్నారు. ఈ పంపిణీలో జరిగిన తమాషా యేమంటే తాము యింకా స్వాధీనం చేసుకొనని భాగాలనుగూడ తమ సొత్తుగానే సిద్ధ యించుకొని, తమలోతాము విభాగాలు చేసుకున్నారు. దర్జీవాడు చొక్కాగుడ్డ కత్తిరించినట్లు, దేశదేశాలను భాగభాగాలుగా తమ తాతగారి సొత్తులాగా విభజించుకున్నారు. ఆయా భాగాలలో జీవించే వ్యక్తుల హక్కులు, వారి భూమి, ఆస్తి, పాస్తులు నీటి వసతులు ఇత్యాదులను ఏమాత్రం గమనించక, ఆయా దేశపటములు దగ్గరపెట్టుకొని, వాటిమీద పెన్సిలుతో గీతగీసుకొని హద్దులు నిర్ణయించుకొన్నారు. నేటి నాజీలమైన అత్యాచారకృత్యాలలో, దీన్నిఅధిగమించగలదా! అయినా తాము నాగరీకులమనీ, నవ్యతా ప్రపంచానికి మార్గదర్శకులమనీ మాస్తులు చెబుతానే వుంటారు! (సశేషం.)

(లోగా మార్చి 24, 31, ఏప్రెల్ 7, 14, మే 5, 12 తేదుల జమీన్‌రైతులలో ఆరు వ్యాసములు ప్రకటితమైనాయి. వాటితరువాయి వ్యాసాలకు ఇదే ప్రారంభం)



ఇండియన్ బెల్డోనా

ఇండియన్ బెల్డోనా హిందూదేశపు శక్తివంతములగు మూలికలచే చేయబడిన అద్భుత గుణముగల పలాస్త్రీ.

ఉపయోగములు.

కీళ్లనొప్పులు, వరిబీజము, యాటీలు, అండవాతములు, రాచపుండ్లు, అర్ధశిర, పరితె గడ్డలు మొదలగు అన్నిరకముల గడ్డలు, కొరుకు, మేహవ్రణములు, గవదబిళ్లలు, పలురకముల బెణుకులు, గండమాల, వర్షాణి, ఏనుగుకాలు, కాల్పులు, దెబ్బలు, శరీరము నందేభాగమునకైన వాపు, రక్తము, గడ్డ కట్టుట, కుక్క, ఎలుక, మొదలగు జంతువులు కాట్లకు, ఇనుము, గాజువాట్లచే కలిగిన గాయములకు ఉపయోగించును. వాడువిధము మందుతోవుండును. మూలికా ప్రయోగముచే తయారుచేయబడిన లోహ, పాషాణ, భస్మ సిందూరములు మా వద్ద దొరకును. మా క్యాటలాగు చూడుడు.

సిద్ధా ఫార్మసీ - తెనాలి.

—: నర్వైట. :—

నరములకు పటుత్వమిచ్చి- శుక్లనష్టమును పోగొట్టి మంచిబలమును కలుగజేయును. వెన్నెముకకు బలాన్ని దేహార్ఫ్య జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును.

15000 మందికి పైగా వుపయోగించి మెచ్చుకున్న ఔషధము నర్వైట 40 దినములకు రు. 5/- 20 దినములకు రు 2-12-0.

వి. పి. ఖర్చులు ప్రత్యేకం.

టానిసినాల్ లేబరేటరి.

56 గోవిందప్పనాయక్‌వీధి, జి. టి. మద్రాసు.

★ కృష్ణా అండ్ కో ★

బుక్ సెల్లర్సు etc., బ్రాడివేరోడ్డు,

(పార్కుప్రక్కన) నెల్లూరు:

మావద్ద, కాలేజీ, హైస్కూలు, మిడిల్‌స్కూలు అన్నిఫోర్మస్కూళ్ల టెక్సు పుస్తకాలు. నోటు బుక్కులు- స్టేషనరీ సామానులు. రోజ లవరాలు అన్నిరకాలుగూడ చౌక ధరకు దొరకును.

హెచ్చరిక.

మాయొక్క- పంచాంగములను, గ్రంథములను, పేటెంటు మందులను విరివిగ కొనువారికి తగు అడ్వాన్సుయిచ్చిమెంటు మెటీరియల్సుతో కూడ సక్రమముగా సప్లయి చేయబడును. మరియు ఆయా ఆర్డర్లను బట్టి తగు కమీషను కూడ యివ్వబడును. కావ కావలసినవారు వెంటనే విరివిగా ఆర్డర్లు యివ్వవచ్చును.

ఇట్లు

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి.　　(M.S.M.Ry.)

"కళా కాంతులులేని కళాశాలలకన్నా, స్త్రీ విజ్ఞాన వికాసమునకు హైస్కూళ్లే మేలు"

నెల్లూరులో కస్తూరిదేవి బాలికా హైస్కూలు ప్రారంభోత్సవంలో శ్రీమతి అమ్ము స్వామినాధన్ అభిభాషణ.

మొదటినుంచి స్త్రీ విద్యావ్యాప్తికి విశేషంగా కృషిచేస్తున్న వదాన్యులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి కృషి ఫలితంగా, మధ్యకొంతకాలం నిలచిపోయిన 21 సంవత్సరాలనుంచి ప్రాథమిక పాఠశాలగా వుంటు "శ్రీ కస్తూరీదేవి విద్యాలయం" యీ సంవత్సరం హైస్కూలుగా మార్చబడింది. (మావిలేఖరి)

ఆంధ్రదేశంలో నేడు బాలికా హైస్కూళ్లలో ఇది 11 వది. నెల్లూరు జిల్లాలోనేగాక, ఆంధ్రదేశమంతటికీ, మిషనరీలుగాని, ప్రభుత్వ యాజమాన్యమునగాక, ప్రయివేటు కమిటీచే నడుపబడు బాలికా హైస్కూలు ఇదే. భారతదేశమంతటిలోనూ గూడ, శ్రీ మాతా కస్తూరిదేవి పేర నడుపబడుచున్న హైస్కూలు ఇంతవరకు ఇదేనని నా నమ్మకం.

సామాన్యంగా పట్టణప్రాంతాలలోవుండే హైస్కూళ్లకు దీనికి చాలా వ్యత్యాసంవుంది. ఋషీవారి విద్యాలయంవలె. దీన్నిగూడ "రెసిడెన్షియల్ హైస్కూ"లుగా చేయాలని విద్యాలయ కమిటీ ప్రధానోద్దేశ్యం అని తెలిసినప్పుడు, స్త్రీ విద్యాభిలాషులందరు సంతోషించెదరుగదా. ఇంతటితోనే విద్యాలయ నిర్వాహకులు సంతృప్తులయిగాక, కస్తూరిబా జీవితములోని ఉత్తమ ఆదర్శములు, జాతీయ భావములు విద్యార్థినులలో వ్యాపింప జేయుటకు, అవసరమగు కార్యవిధాన మంతటినీ అనుసరించెదరు గాక యని ఆశించుట అధర్మంగాజాలదు. ఆవిధంగా విద్యాలయాన్ని నడుపుచూ మాత్మ కస్తూరకార్థం నిర్మింపబడ్డ సార్థకమైన హైస్కూలు అను కీర్తిని నిల్పుకొంటారనే నా నమ్మకం.

ఆటంకాలు, అవాంతరాలు.

ఒక వుత్తమకార్యం తలపెట్టబోతే, ఆ కార్యనిర్వాహకుల నిగ్రహశక్తిని పరీక్షించుటకుగాబోలు, మొదటినుంచి యెన్నెన్నో ఆటంకాలు, అవాంతరాలు కల్పించబడటం సహజం. అట్లే యీ హైస్కూలుకుగూడ గవర్నమెంటునుంచి రికగ్నిషన్ రావటమే చాలా ఆలస్యమైంది. అందువల్ల హైస్కూలు తప్పితంగా నడుపబడుతుందనే నమ్మకం పొందుట లేకపోయింది. ఇతర హైస్కూళ్లన్నీ అపుడే తెరిచేశారు. కాంబట్టి చాలామంది తలిదండ్రులు తమ పిల్లలను శాళ్లో చేర్పించుకొన్నారు.

దీనికితోడు విద్యాలయ ప్రారంభోత్సవం జరిగే రోజువరకు, విద్యాలయ భవనంలో కాపురముంటున్న D. M. O. గారు అనేక కారణాలవల్ల భవనాన్ని ఖాళీచేయలేక పోయారు. ప్రారంభోత్సవం నాటి వుదయానే ఆయన ఖాళీచేసింది. ఇదంతా విద్యాలయ నిర్వాహకుల నిబ్బరమును. ధైర్యమును పరీక్షించినాయి. ఈ అవాంతరాలన్నింటినీ ధైర్యంగా రాకచక్యంతో దాటి యెట్లకేలకు 16 తేదీ ప్రారంభోత్సవం జరిపించారు.

దర్గామిట్ట.

దర్గామిట్టలో 16 యకరాల భూమి మధ్యవున్న ఆ పెద్ద ఆవరణలో హైస్కూలు ప్రారంభోత్సవం జరుగుతుంటే నెల్లూరు పట్టణంలోని నాల్గుమూలలనుంచి వచ్చి పొమ్మ ర్కైలు, బండ్లు, కాళ్లకు అంతు లేదు, చుట్టుప్రక్కల పల్లెలనుండిగూడ విద్యాలయ ప్రారంభోత్సవ మహూర్తానికి అరుదెంచారు. వచ్చినవారందరిని పరామర్శించుచూ, వారివారి స్థానాల వారికిచూపుచూ, ఆహ్వానభారం నిర్వహించిన వారందర్నీ అభినందించక తప్పదు.

10కి గంటలకు ప్రారంభోత్సవం, విద్యాశాఖాధికారిణి శ్రీమతి యి. వి. ఇస్రేయల్ నతిగారి అధ్యక్షతన జరుపబడింది. నరసకవి పెండర్ల రామకృష్ణయ్యగారి ప్రార్థనతో నాటి కార్యక్రమం ప్రారంభమైంది. పాఠశాల కార్యదర్శి శ్రీ రేబాల దశరధ రామిరెడ్డిగారు సదారంభమున తమ నివేదికను చదువుచూ 14 మంది విద్యార్థినులతో ప్రారంభమయిన ప్రాథమిక విద్యాలయం హైస్కూలు స్థితికి వచ్చిన పంపకమును వెలిబుచ్చారు.

అధ్యక్షురాలు తొలిపలుకులలో "స్త్రీ విద్యావ్యాప్తికి రామరెడ్డివంటి వదాన్యులు కృషిచేయుట ముదావహామని. స్త్రీ పురుషులకు విజ్ఞానగంధాన్ని వెదజల్లుట సంఘాభి వృద్ధికి మార్గదాయకమని" ముచ్చటించిరి.

ప్రారంభోత్సవం.

పిమ్మట విద్యాలయ ప్రారంభోత్సవం జరుపుచూ శ్రీమతి అమ్ముస్వామినాధన్‌గారు "స్త్రీలందరికి కళాశాల విద్య అనవసరమని, సామాన్య స్త్రీజనమునకు కళా కాంతులు లేని ఆకళాశాల విద్యకన్నా స్వయం ఆలోచనాశక్తిని పెంపొందించుకొనుటకు తోడ్పడు ఇలాంటి హైస్కూలు విద్యావాలునని" తెలిపిరి.

వందాభాషిణివుపన్యసించిన మీదట, కమిటీ తరపున శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి వందన సమర్పణంతో నాటి కార్యక్రమం ముగిసింది.

నేటిస్థితి

ఇంతవరకు హైస్కూలులో పైతెల్పిన అవాంతరాలన్ని వున్నప్పటికీ 60 మందిపైగా విద్యార్థినులు చేరారు. హెడ్ మిస్ట్రెస్ మిస్. సీతారాంగారు నాగపూరులో లెక్చరర్ పదవి వచ్చినందున, ఆపదవిని వదలుకొని - విద్యాలయమునకు 100 రూ, విరాళమొసంగి వెళ్లిపోయిరి. మిస్. జ్ఞానయ్యనాయుడు గారు (జ్ఞానయ్యనాయుడుగారి కుమార్తె) హెడ్ మిస్ట్రెస్ పదవి నిర్వహించుచున్నది.

కళ్లనీళ్లుతుడిచే కంట్రోలే!

ధాన్యంధరలు పెరుగనివ్వాలి

నెల్లూరుజిల్లా రైతుసంఘ తీర్మానాలు.

15 తేదీ సాయంత్రం 4 గంటలకు జమీన్‌రైతు కార్యాలయంలో నెల్లూరుజిల్లా రైతుసంఘం(అఖిలభారత ఆంధ్రరాష్ట్ర రైతు సంఘముకు అనుబంధశాఖ) కార్యవర్గం శ్రీ విస్సా కృష్ణమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారిని అధ్యక్షులుగను. శ్రీ కాకు సుబ్బరామరెడ్డి, వొంటేరు వరదారెడ్డిగారలను వుపాధ్యక్షులుగను. శ్రీ మునుకూరు సుందరరామరెడ్డిగారిని ప్రధాన కార్యదర్శిగను దివి కొండయ్య, విస్సా కృష్ణమూర్తిగారల సహాయ కార్యదర్శులుగను ఎన్నుకొనిరి.

పిమ్మట వివిధ తాలూకాలలో రైతుసంఘముల నేర్పరచుటకు తాలూకాలర్గనైజర్ల నియమింపబడిరి.

"కంట్రోలు విధానము- ధాన్యంధరలు" మీద ఒక తీర్మానంచేస్తూ నేడు అమలులోవున్నది నామమాత్రపు కంట్రోలేననీ, పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయపనిముట్లు, ఎరువులు వగైరాల ధరలు విపరీతంగా పెరిగిపోయినాయనీ. కావున తదనుగుణ్యంగా ధాన్యం ధరలుగూడ పెరుగనివ్వాలని కోరినమీదట; వ్యవసాయపనిముట్లు, ఎరువులు మున్నగు ప్రధాన వ్యవసాయావసరములగు వస్తుసామగ్రి వ్యాపారం దొంగ మార్కెట్లకు దారితీయు వ్యక్తులచేతుల్లోనుంచి తప్పించి, ప్రతిపట్టణంలోనూ ప్రభుత్వమే ప్రత్యేక డిపోలద్వారా వాటిని అమ్మించాలని, లేదా అన్ని సహకారసంఘాలు, అగ్రికల్చరల్ డిపార్టుమెంటులద్వారా వాటిని అమ్మించాలని కోరినారు.

గ్రోమోర్‌ఫుడ్ స్కీముక్రింద జరిపించవలసిన పనులలోగూడ లాభదాయకమగు ప్రాజెక్టుల నిర్మాణముకే ప్రభుత్వం పూనుకునివుండటం, అధికాహారోత్పత్తి పుర్యమమే అనిపించుకో జాలదని అభిప్రాయపడుచూ, వనవుయున్న అన్నిచోట్ల మాలన ప్రాజెక్టుల నిర్మాణముకు లాభనష్టముల నెంచక, ప్రభుత్వము పూనుకొని, అధికాహారోత్పత్తి పుర్యమము చేయూత నివ్వాలని కోరుచూ తీర్మానము చేసిరి. —— (మా. వి.)

కావలి డి. ము. కోర్టులో

Os. 48 of 1939

వాది (పిటీషనర్లు)
అత్తిపాటి వరసయ్య వగైరా.
ప్రతివాదులు (రెస్పాండెంట్లు)
(1) అత్తిపాటి నరసారెడ్డి కొమార్తె పిచ్చయ్య.
(2) ఆ. సుబ్బారెడ్డి కొమార్తె లక్ష్మయ్య.

యీ నెంబరున వాదులు (పిటీషనర్లు) మీమీద పొందియుండే ప్రిలిమినరీ డిక్రీనిబట్టి ఫయినల్ డిక్రీని పొందగోరుచూ పై నెంబరున పిటీషన్ పెట్టినందున్ను మీకు నోటీసుకుగాను తె 11-8-44 దికి వాయిదా వేశియున్నది ఆరోజు పగలు 10 ఘంటలకు కోర్టుకు హాజరై మీకుగల ఆక్షేపణలు స్వయముగా గాని వకీలు ద్వారాగాని తెలుపుకోవలెను. లేనియెడల యీ విషయం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందువల్ల తెలుపడమైనది.

కావలి 17-7-44. } పుదారి రామయ్య, B.A.B.L. పిటీషనర్ల వకీలు.

కావలి డి. ము. కోర్టులో.

Sc 91 of 1944

వాది: వమిరిమర్రి చెంచులక్ష్మమ్మ
ప్రతివాది: కోట రామచంద్రారెడ్డి.
పై ప్రతివాదిక్కి దావా నోటీసు.

యీ నెంబరున వాది మీమీద అగ్రిమెంటుకాబు తాలూకు అసలు ఫాయిదాలను రాబట్టుకొనుటకు దావావేశినందున్న నీకు దావా నోటీసుకుగాను 18-8-1944 దికి వేయబడి యున్నది. సదరు తేదిన పగలు 10 ఘంటలకు కోర్టుకు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల యీ విషయం నీ పరోక్షమున తీర్మానించబడునని యిందువల్ల తెలుపడ మయినది.

కావలి 17-7-44. } పుదారి రామయ్య, B.A.B.L. వాది అడ్వకేటు.

కావలి డి. ము. కోర్టులో

Sc- 19/1944.

కండ్లగుంట చిన వుల్లయ్య — వాది.
1 తుమ్మగల్లు గురప్ప వగైరా — ప్రతివాదులు
2 పొన్నగిరి యంకన్నకు - సాకిన్ నెమ్మికల్లు మజరా పంగాల, నెల్లూరుజిల్లా.

వాది మీమీద ప్రోనోటు తాలూకు అసలు ఫాయిదాలు రు 198-5-0 లు రాబట్టుకొనుటకు దావావేసివున్నందున్న నోటీసు నిమిత్తం తే 21-8-44 దికి వాయిదావేయబడి వున్నది. ఆరోజు వుదయం 10 గంటలకు వకీలు ద్వారాగాని స్వతహాగాగాని హాజరయి మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించబడునని తెలుపడమైనది.

కావలి 14-7-44 } వనుమర్తి సత్యనారాయణ, బి.ఎ.బి.ఎల్, వకీలు. వాది

ప్రింటెడు చీరలకు ప్రాతినిధ్యం.
శ్రీ
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

—: నిరాశ జెందకుడు :—
★
ఏలాటి దురభ్యాసములచేనయినా, వీర్య పటుత్వం పూర్తిగ గోల్పోయినవారికి, నెల్ప తరుణం.
వెంటనే తెలిసికొనుడు.
డా. టి. రామచంద్రరావు,
మిరియాలపాలెం, ఒంగోలు.

మెషినరీ

మాకంపెనీలో వర్షమిషనర్యు కావలసిన అన్నివిధములయిన హార్లరు సామానులు, పెల్టులు, వాటరు పంపులు, వయిపులు, వయిపు పిటింగు సామానులు, క్రొత్తవి, పాతవి. సరసమయిన ధరలుకు విక్రయించబడును, రెండుహ్యాండు ఆయిల్ యింజనులు కూడా సప్లయి చేయబడును.
యస్. వి. కృష్ణయ్య,
మిల్లుస్టోర్సు, హార్డువేరు మిషనరీ మర్చంటు.
ట్రిముయరు ప్యాంకు యెదుట - నెల్లూరు.

నోటీస్

యున్యానిక్ పండిత
— — డాక్టర్ పి. వి. యస్. రావు,
(దీర్ఘరోగ చికిత్సానిపుణులు)
రంగనాయకులపేట, 411 గోపురంవీధి, నెల్లూరు
స్త్రీ - పురుషుల సమస్త కఠిన, దీర్ఘ వ్యాధులను పూచీమీద బాగుచేయుచున్నారు.

యోగరత్నాకరము
●
ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0
(ఖర్చులు ప్రత్యేకము)
అచ్చగును :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
చిందువారివీధి, : : నెల్లూరు.

నకలు మందులను చూచి మోసపోకుడు ★
అసే కాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన డా॥ పెంచల నారసింహాది
చర్మరంజన్ (రిజిష్టర్డు)
సమస్త చర్మవ్యాధులకు ఉపయోగించుడు.

నాణ్యమునకు —
నవ నాగరకతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నవ యౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రమణావిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.
మదనమంజరిఫార్మసీ, పైనాబజారు, మదరాసు
నెల్లూరు: ఆరోగ్యఫార్మసీ, ట్రంకురోడ్డు.
భీమవరము: మాదేపల్లి నాగేశ్వరరావు అండ్ కో.,

నెల్లూరు ముచ్చట్లు

(2 వ పేజి తరువాయి)

ఇంతకూ యీకటువుకేది ఉపాయమేమిటా? అనే దేవరిస్తూ కొత్త కలెక్టరు ఒకసారపాటు చేశారు. రేటుహెచ్చించినప్పుడు పాతహోల్‌సేల్ డీలరుకే ఒకవాన్సుయిచ్చి తర్వాతమారిస్తే బాగుండేది. లేదా పాత కన్ట్రాక్టర్లను, 84 పాతరిపోలువారిని పిలి పించి ఆలోచిస్తే బాగుండేది. సరే: గతం గతః.

ఇక కర్తవ్యమేమి? ఈకన్ట్రోలుకటువుకు కారణ మేమిటి? అడవుల్లో కన్టెలేకనా, లేక అడవుం నుంచి నెల్లూరుకు సప్లయికాకనా అనేది విచార జేయ్యం. ఫారెస్టు ఆఫీసరువల్ల కొంతఆలస్యం జరి గినమాట నిజం. కాని యీనాడు ఎంతో కన్టె అడ వుల్లో వున్నదే అదెందుకు రావడంలేదు. పెరం కొండ కూపులో 1943, 44 లాటుకు 100టన్నుల కన్టె కొత్త హోల్‌సేల్ డీలరు స్వాధీనంచేకొనే ఆ కన్టెందుకు రావడంలేదు?

ఇంతా అద్యంతాలు పరికిస్తే కన్టె సమృద్ధిగా వుండనీ, అడవులనుంచి టవునుకు చేరడానికి బండ్ల సప్లయికావడంలేదని తేలుతున్నది. అయితే పూర్వం మాత్రం బండ్లు పుష్కలగావుండి యీనాడు లేకపోవ డానికి కారణమేమిటంటే? పూర్వము కంట్రాక్టుదార్ల అధికార్ల ప్రాబల్యంలేకుండా తామే వాళ్లకు కావల సిన అప్పు నప్పు అవసరపెట్టి బండ్లయిచ్చి కావలసిన బండ్లనంతా తమచేతిక్రింద పెట్టుకునేవాళ్లు. ఈనాడు అలాజరగడంలేదు. హోల్‌సేల్ డీలర్లు కొత్తబిచ్చగాళ్లు కావడంవల్ల వాండ్లు అధికార్లప్రాబ ల్యంమీదనేగాని స్వంతకాళ్లమీద నిలబడిదంలేదు.

కావున మాసలహా ఏమిటంటే? ఈమహబూబ్ ఖాసాహెబువల్ల ఇక యీరథంసాగదు. కావున పాతహోల్‌సేల్‌డీలరును, పాతదొడ్లవారిని, పాత కం ట్రాక్టర్లను. పాత తహసీల్‌దారును (మన్నారరావు నాయుడుగారినే) కూర్చొబెట్టి తరణోపాయమేమిటో వెంటనే ఆలోచించవలెను. ఆలస్యంజరిగితే వర్షా కాలంవస్తుంది. మహాయిబ్బందివస్తాం. కావున జాగ్రత్త!!

మరొకసలహా:—సప్లయి బాగాఅందేదాకా కాఫీ హోటళ్లకు యిచ్చేకన్టెను పూర్తిగా ఆపివెయ్యడం మంచిది. ప్రజలకు తిండిలేకపోతే యిబ్బందిగాని కాఫీహోటళ్లు లేకపోతే అంతప్రమాదంగాదు. కావున భోజనహోటళ్లకుమాత్రం సప్లయియిచ్చి, కొంత కాలం కాఫీహోటళ్ల సప్లయి నిల్పివేసి, అధికార్లు ముందుబంతినిగూడ ఆపి, పాడలకులగిన సప్లయి యివ్వమని మాసలహా.

అవీ-ఇవీ

బ్రాహ్మణపులి:—హిందూమహమ్మదీయ గలా టాలో 30-8-41 తేదీన విస్తేతపత్త్రయ్యను చిక్కరిం చి యిండ్రాజు గోపాలకృష్ణయ్య పులివేషంవేశారు. అరెస్టుచేసి కేసుపెట్టారు. 2 క్లాసు మేజిస్ట్రేటు విచా రించి 2 మాసాలు కఠినశిక్ష, 25 రూ. జుల్మానా విధించారు.

అపీలులో గవిటీదొర పునర్విచారణకు క్రిందికి బంపారు. మళ్లీ విచారణజరిగి రూ. 50, జుల్మానా, కట్టకుంటే 2 మాసాలు శిక్ష విధించారు.

తిరుగా అపీలుచేయగా చిన్నదొర తిరుగా పునర్వి చారణకని క్రిందికోర్టుకు పంపగా యిప్పుడువిచారణ జరిగి తిరుగా రు. 50 లు జుల్మానా, కట్టకుంటే 2 మాసాలు కఠినశిక్షవిధించారు. జుల్మానా కట్టకుండా జైలుకు వెళ్లి తిరుగా అపీలుచేసి, బెయిల్‌మీద 15 తేది విడుదలైవచ్చారు.

పులివేషంవేసిందిమొదలు వీరికి "బ్రాహ్మణపులి" బిరుదం లభ్యమైంది. ఆయనగూడా కోర్టులోసైతం తనపేరులో "బ్రాహ్మణపులి" పౌరుషనామధేయం గూడా అతకేస్తారు. ఇట్లివేగదా! యీనాడు ఎన్నో పౌరుషనామధేయాలే యింటిపేర్లక్రింద నిలబడిపోయి నవి.

* * *

పిళ్ల సుబువారంగారి పెరోలు 25 తేదివరకు పొ డిగించారు. కుమార్తె పెండ్లి ఆగష్టు 6 తేదిన. అనాడు ఆయన ఉండడేమో? పహాయవడి అవివాహిన్ని తక్కాగా నెరవేర్చవలసిన బాధ్యత వహించెప్పిన, నాయకుల భుజస్కంధాలమీద ఉన్నది.

నాటకాల పురాణం ★

చిత్రగుప్తుడు.

కోవూరు:— 25 వ తేది తుల. సత్య పూర్ణిమ, రుక్మిణి అభినవసారధ, పతిని శ్యామల, కృష్ణ బందా, నారద కొత్తూరి సత్యనారాయణ.

కృష్ణునికాబుజారి పద్యాలోఐదినా ప్రోమాలాగున్న దన్నారు. వసూలుకంటే ఖర్చులే ఒక వందకాస్తి.

కొడారు:— ఉప్పుకొరారులో 28 తేది వీరాభిమన్యు. "దక్షిణుడు తలగడగలోనే పరిగండ్లవాన వచ్చింది" అన్నట్లు వర్షంవల్ల సుబ్బారంగు పోలెళ్లారాయిబడ్డది.

గూడూరు:— రెడ్‌క్రాస్ సహాయార్థం 27 తేది 'భారతవిజయం,' సోమిరెడ్డి, సుబ్రహ్మణ్యకుమారి, లక్ష్మీకాంతం, రంగుల వెంకటసుబ్బయ్య తప్ప తక్కినవారంతా గూడూరువారే. నాటకం అద్భు తమైనై. టక్కెట్లు పోయివద్ద రు. 25 లు, బయట రు. 80 లు, కుల్ల వసూలు రు. 105 లు. ఖర్చులు రెండువందలకుపైన. అయితేమేమిలెండి! రెడ్‌క్రాస్ ఫండులో యింకా పన్నెండువందలుందిగా!

సరేగాని యింకా ఆక్టర్లకు డబ్బుముట్టలేదటనే శెట్టిబదర్!

ఎందుకుయీలాటినాటకాలువేస్తున్నారో? దేముని కేయెరుక!

అలగానిపాడు:—28 వ తేది ఒకపార్టీవారు సారంగ ధర ప్రదర్శిస్తే, రెండవపార్టీవారు టిక్కెట్లులేకుం డానే సక్కుబాయి ప్రదర్శించారు.

సారంగధరమాదిరే సక్కుబాయివుంది. సక్కు బాయిమాదిరే సారంగధరవుంది. "దొందూ దొందే"

సింగరాయకొండ:— 29 వతేది కృష్ణలీల. గగ్గయ్య, చెన్నూరు, మున్నగు ప్రఖ్యాత నటనటీగణంవచ్చినా వర్షమేమో ఆగలేదు. ప్రోమాసలుపుకొని అందరూ వచ్చినదారిన వెళ్లినపుణ్యంటివారలైరి.

గండవరం:—30 తేది కృష్ణలీల. గగ్గయ్య, చెన్నూ రు, కేసరి, కల్యాణి, మున్నగువారు నటవర్గం. ఇక్కడగూడ వర్షదేవతాప్రత్యక్షం. నాటకంనిల్పి విండి మిరియం, దోసకాయపచ్చడి, కమ్మటినెయ్యి బలే మజాగాభోజనం ఇంటికి పైనంగూడాజరిగినవి.

ముత్తుకూరు:— 1 వ తేది "రాణాప్రతాప్" పిల్లనమా జంవారు ప్రదర్శించిరి. యాక్టర్లు అర్థమైనారేగాని నాటకం అర్థంకాలేదని పామరులమాట.

లక్ష్మీనృసింహపురం:— 2 వ తేది తిరుగా ద్రౌపది ప్రదర్శించిరి. గతపర్యాయం తగ్గిన ఉప్పును భర్తీ జేసి, యింగువ తిరుగబోతకూర పెట్టినారు, పచ్చడి బాగున్నది. "స్పర్ధయా వర్ధతేవిద్య" అన్నారుపెద్దలు.

తురిమెర్ల:— లవకుశ 4 వ తేది వర్షంవల్ల ఆగినా 5 వ తేది ప్రదర్శించిరి. వసూలు వంద, ఖర్చులు నాలుగువందలు. అందరు ఆపూరినటకులే, విమర్శ కెదములేనిమాట.

ముత్తుకూరు:—16-వ తేది సారంగధర, స్థానం బండ, బడాబడా. ఖర్చులుపోను ఒకసంచి మిగిలి పుంటుంది. వెంకయ్య సహాయార్థం పోసిలే పాపం!

కోవూరు:—2-వ తేది మిడిల్‌స్కూలు బాలికలచే కృష్ణతులాభార ప్రదర్శనము. నారద, సత్య, జాంబ వతి, మిత్రవిందలకు వెండిపాత్రల బహూకరణాలు. నారదపాత్రధారిణికి సువర్ణపతకంగూడ.

ఇతి నాటకప్రస్తావనాధ్యాయః.

ఖరేదుగ్రామ మలేరియా బాధితుల సహాయార్థం హిందూసభ సెక్రెటరి రు. 100 లు వసూలుచేసి పంపినాడట.

* * *

జిల్లాబోర్డు మీటింగు 31-7-44 తేది నెల్లూరులో జరుగును.

* * *

రాజేంద్రరావుగారు రిజిస్ట్రేటింగు ఆఫీసరుగా రాజీనామాపెట్టి ఒకనెల సెలవుకోరెను.

ఆదివెలమసంఘం - నెల్లూరు.

సైనంఘ కార్యవర్గ సమావేశం యీనెల 30 తే దిన గూడూరులో జరుగును. స్కాలర్‌షిప్పుల నిర్ణ యం వగైరా విషయాలగూర్చి యోచించబడును.

—కార్యదర్శి.

వెంకటగిరి దివాణం

యకరాకు రు 15 లు
సిస్తు చెల్లించే రైతులగోడు

వెంకటగిరి సంస్థానంవారి యిలాకా తూర్పుకను పూరు అనేగ్రామంలో పోయినసంవత్సరం హస్త కార్తిలోవచ్చిన వెల్లువలకు పిర్లవరంవద్ద వల్లాకాల్వ తెగి బకింగ్‌హామ్ కాలువలోపడి కనుపూరుయిలాకా మడుగుక్రిందకారు 1353 పసరీ పూర్తిగా మురు గుతుపోయింది. మురుగుకు రిపోర్టులుగూడ పెట్టు కొనియున్నారు. తహసీలుదారుగారి తనిఖీగూడ జరిగి యున్నది. ఆ పోకాడవిషయమై సిస్తులు చెల్లించు కొనియున్నారు. ప్రిదమకారుసిస్తు రెండోకారుసిస్తుకు ముజరా పెట్టుకుంటామని సిస్తులకాలంలో వచ్చిన తహసీల్‌దారుగారు వాగ్దానంచేసియున్నారు. పోయిన సారి వర్షాలు యెక్కువగా కురిసినందున సొనలు కాలువలు యెక్కువగా పూడిపోయి 54 పసలికి కారుపలితం సాగుచేయుటకు నీటిపసతిలేక రైతులు శ్రమపడుతున్నారు. ఇదివరలో సొనలకు మరామ త్తుకు శాంక్షనుచేసి రెండుసొనలు మరా మతుచేయబడి ఒకసొన నిల్చిపోయివున్నది. మరా మత్తులు చేయించనిదేగాని కారుపలితం పండేటట్లు కనుపడలేదు. సంస్థానంవారు దయచేసి సదరు యీర్పుకనుపూరు నీటిపసతివిషయమై వెంటనే శ్రద్ధ తీసికోవలసిందిగా ప్రార్థన. అపూరివారందరు చాల పేద రైతులు. ఇప్పుడు యి 1కి రు 15 వంతున సిస్తుచె ల్లిస్తున్నారు. సిస్తుతగ్గించి పట్టాలిప్పించవలెనని కోరు తారు. పట్టాలులేకుంటే సిస్తులుకట్టేందుకు వీలులే కుండావున్నది.

—ఒకరైతు.

శ్రీ సింహపురి వ్యాయామమండలి,

జి. చెంచురామయ్యనాయుడుగారు రు 100 లు విరాళమునొసంగి యావజ్జీవ రాజపోషకులైరి.

మండలిసభ్యులును, యువకులును, శ్రీమంతు లును, ఉదారులును, శరీర వ్యాయామాభిమానులును, ప్రస్తుతము మామండలి ఉపాధ్యక్షులలో నొకరైన శ్రీ జి. చెంచురామయ్యనాయుడుగారు (మైకామైనరు) ఈదినమున మండలిస్థలము కొనుగోలునకు రు 100 విరాళమునొసంగి, మామండలి యావజ్జీవిత రాజపో షకులైరని తెలియజేయుటకు మిక్కిలి సంతసించు చున్నాము. అందులకు వారికి మేమెంతయు కృతజ్ఞ లము. ఇట్లే, ఇతరులును ఉదారమనస్సుతో మామం డలికి చేయూతనొసగి, మమ్ములను ప్రోత్సహింప ప్రార్థన.

కే. యస్. సుందరరాజారావు,

అధ్యక్షుడు.

నెల్లూరు బజారుధరలు,

మొలగొలుకులు	పుట్టి 1-కి	145	0	0
కేసర్లు		115	12	0
రాగులు		200	0	0
జొన్నలు		215	0	0
సజ్జలు		210	0	0
పులవలు	తూము 1-కి	10	0	0
పెసలు	..	14	8	0
చింతపండు	వీశె 1-కి	0	12	0
మిర్చి	..	1	12	0
బంగారు (మద్రాసు)	సవరం 1-కి	51-12-0		
వెండి ..	తులం 1-కి	1-6-0		

వి. ఆర్. కాలేజి అండ్ హైస్కూల్ కమిటీ—నెల్లూరు.

పాతవిద్యార్థుల నియోజకవర్గం

ఎలెక్షను అధికారుల ష్యాలెట్‌పేపర్లు తీసికొను టకు కడపటిదినం 14-8-44 తేది సా. 5 వరకు పొడుగించడమైనది. 15-8-44 తేది ఉ. 11 గం.కు ఓట్లు లెక్కించడం ప్రారంభమగును.

ఎ. సి. సుబ్బారెడ్డి

19—7—44.

ఎలెక్షను అధికారి.

శ్రీరామయోగిగారి జన్మోత్సవం

నెల్లూరుకు పశ్చిమంగా 12 మైళ్లలోవుండే అన్నా రెడ్డిపాలెం శ్రీరామక్షేత్రమున శ్రీరామయోగీంద్రుల జన్మదినోత్సవం 28-7-44 తేది అష్టమి, శుక్రవారం నాడు యోగీంద్రుల సన్నిధానమునందే జరుగును.

మహాత్ముల స్మరణోత్సవం పేదాదికాకపూట ఖామంతా వస్తారుగదా!

యుద్ధబాండ్లు పోయినవి.

ఈదిగువ యివ్వబడిన నంబర్లుగల బాండ్లు దొంగిల నము పోయినవి. వీటివిషయమై సమాచారము తెలిసిన వారు మాకు దయయుంచి తెలుప ప్రార్థించుచున్నాము.

పోయినబాండ్ల వివరం.

చలువాది బాలయ్య:-

(1) నెం. M. S. 054446 రు 100/-

(2) నెం. M. S. 054748 రు 200/-

(3) నెం. M. S. 054590 రు 1000/-

(4) నెం. M. S. 055000 రు 1000/-

కోరడ్ల రంగయ్య:-

(1) నెం. M. S. 054749 రు 200/-

(2) నెం. M. S. 054750 రు 200/-

దగ్గుమాటి పెద్దన్న:-

(1) నెం. M. S. 054913 రు 500/-

ఇట్లు,

చలువాది బాలయ్య,

408 స్టోనుహవుసుపేట - నెల్లూరు.

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 3/43.

శ్రీ రాజా బుచ్చి సీతాయమ్మగారు:- వాది.

1. శ్రీ రాజా శ్రీరంగ సత్యనారాయణ రామచంద్ర వెంకటనరసింహ భూపాల బహద్దరువుగారు వగైరాలు.- ప్రతివాదులు.

1 లో ప్రతివాది శ్రీ రాజా శ్రీరంగ సత్యనారా యణ రామచంద్ర వెంకటనరసింహ భూపాల బహద్దరు రావుగారు.

1 లో ప్రతివాదికి ఇందువల్ల తెలియచేయడమే మనగా యీ నెంబరున వాది దావా మొత్తం రు 13264-10-0 లు రాబట్టుకొనుటకు పై నెంబ రున దావా దాఖలుచేసి యున్నది. సదరు దావానోటీ సుకుగాను తే 31-7-1944 దికి వాయిదావేశి యున్నారు. 1 లో ప్రతివాదికి యేమయినా ఆక్షేపణ ఉన్నయెడల వాయిదానాడు పగలు 10 గంటలకు పయి కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు విచారించి తీరుమానించ బడునని ఇందువల్ల తెలుపడమైనది.

నెల్లూరు, 17-7-44. } టి. ఎ. శివరామయ్య, వాది ప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు 1943 సం॥ నెం 606 రు.

వెంకటగిరి రాజాగారు — వాదిగారు

1. పోగోటి సుబ్బరాయుడు కావలి డి. బోట్లు పోవడు శ్రీయుడు.

2. ఆ రామయ్య } వెంకటగిరిటవున్

3. ఆ కృష్ణయ్య

4. అనవిగన్త సుబ్బనరసయ్య - పోలుబాయపల్లె

ప్రతివాదులు.

వెంకటగిరి తాలూకా కల్లూరుపూడి పోగోటివారి కొత్తమాన్యంమీద 1349-50-51 ఫసలీలకు రావల సిన బాకి రు. 24-7-2 లు రాబట్టుకొనుటకు యీ దా వాదేశపున్నారు. యీదావా ప్రతివాదులకు నోటీసు నిమిత్తం తే 22-7-44 దికి వాయిదా అయివున్నది గనుక తెలుపడమైనది.

యం. వరహాచార్యులు,

వాదిగారి అడ్వకేటు.

ఎల్లప్పుడు సొకమ్మాస్ కాఫీ వాడుడు

Agents: NARASIMHAM & Co., Trunk Road, NELLORE.

లోకాభిరామాయణం

— చండి జగన్నాధం.

గాంధీ ప్రకటనలు రాజాజీ సూచనలు ప్రజా వకవాదం.

క్రిప్సు ప్రతిపాదనలకు ప్రభుత్వం కట్టుబడి వున్నది.

"రెంటికీగల భేదమేమి?"

"భేదం లేకుంటే మంచిదేగా! మరి నా సూచనలను అంగీకరించరాదా?"—గాంధీ.

దీనిరావమేమి తిరుమలేశ!

• • •

చిన్నాపై జరిగిన రాజాజీ ప్రకటనపై మాజీ ప్రధానికి మాజీమంత్రి సర్యుకువివరణం. 'టైమ్సు ఆఫ్ ఇండియా' 'స్టేట్స్‌మన్' పత్రికల వ్యాఖ్యలు ఒక్కటీకీగావున్నవి.

ఆచార్యునికి అహంభావంతగ్గి, మాతృస్థానాన్ని గురు పీఠాన్ని వ వీడిస్తున్న కాలంలో. అనుచరుడు "ఆత్మగౌరవం" హెచ్చు రాడికల్‌తత్వం జీర్ణించు కుంటున్నాడు కాబోలు!

రాజాజీ సూచనలకు గాంధీ ఆశీస్సు లెందుకిచ్చెను? ఈ ప్రశ్నకు సహృదయుడగు ఒక ప్రముఖ సంపాదకుని వ్యాఖ్య!

"ఇందులోని విశేషమేమంటే. పరాయివారితో సంబంధంలేకుండా మనలో మనమే కలబడుక్కోని తగాదా పరిష్కరించుకొనే ఇదొక ప్రయత్నం. ఉభయులు కలిసి 'అధికారం అప్పగించండయ్యా' అని సర్కారువారిని ఎదుర్కోవడం మరొక విశేషం!"

• • •

"వీళ్లంతు స్వంత అభిప్రాయాలంటూ ఏవీలేవా? రష్యా ఎటుదిరిగితే, వీండ్లూ అటు తిరగవలసిందేనా" అని కమ్యూనిస్టులను పరిహాసంచేయడం పరిపాటైపోయింది కాని, నిజంతెలిస్తే హేళన చేయరు; కఠిన గుండెవాడైనా జాలి పడతాడు.

"1912 అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ (Communist International) సభకు ఫాస్టర్ ప్రతినిధిగా అమెరికానుండి వచ్చాడు. ఒకనాడు జనోవీవ్ (అం. క. పార్టీ సభాధ్యక్షుడు) ఫాస్టర్ చేతికి ఒక పత్రం అందజేశాడు. పత్రం అడుగున చేవ్రాలు పెట్టడానికి స్థలంవున్నది. ఆ పత్రం అమెరికా పార్టీ కార్యవర్గానికై ఉద్దేశింపబడినది. దరిమ సారంగా అది వర్తించుకోవలెను.

"ఫాస్టర్ కేకాలి, ఆత్మాభిమానంగల నాయకుడని నా విశ్వాసం, అందుచేత అతడితో నేనిలా అన్నాను: "ఇదేమిటీ కర్మ. రష్యా పార్టీ నాయకుల ప్రయివేట్ మీటింగులో మీ పాలసీ నిర్ణయం కావడమేమిటి?"

"ఫాస్టర్ అంతట నాకిలా సమాధానమిచ్చాడు. 'నిజమే, మాక్సు! నా కిష్టంలేనివనులిక్కడ చాలా వున్నవి. అయినా ప్రస్తుతానికి సర్దుకుపోవలెను. ఏమంటావా, ఈ రష్యావాండ్ల కీర్తి ప్రతిష్ఠలు నేడు అమితంగా వుంటున్నాయ్. అటువంటప్పుడు కాదని మనం విప్లవోద్యమాన్ని కొనసాగించలేము.

"ఫాస్టర్ పత్రంపై ఆనాడు సంతకంపెట్టాడు. పిరిమిల్లాన అటువంటి పత్రాలనేకం సంతకాలైనవి. ఇప్పటికీ ఫాస్టర్ సంతకాలు పెడుతూనే వున్నాడు," మాక్సు ఈస్ట్‌మన్.

ఫాస్టర్ కొమ్ములు తిరిగినవాడని ప్రతీతి. వానికే ఈదుర్గతి సంభవించెనే, మరి ఇతరులది ఒక లెక్కా?

ఈస్ట్‌మన్ స్వతంత్ర భావజగం సామాజికవాది. ట్రాట్‌స్కీ స్నేహితుడయ్యూ, ట్రాట్‌స్కీవాది కానివాడు. స్నేహితుని రచనలనేకం ఇతడి పిరిత విమర్శకు గురికైనవి.

"మార్క్సిజమ్, ఇజ్ ఇట్ ఎ సైన్సు!" ఈతడి వ్యాసపిన గ్రంధం. విమర్శకులకు దండి విందు.

• • •

జాతీయ ప్రభుత్వ స్థాపనద్వారా ప్రతిష్టంభనను అంతమొందించవలెనని ప్రజాపక్షం కోరుతుంటే,

"మీలోని కొందరి ప్రముఖులకు ప్రాతినిధ్యం ఇవ్వాంగదా వైస్రాయి కార్యవర్గంలో!" అని ప్రభుత్వం ఎదురుసమాధానం చెబుతున్నది.

ఈ ప్రాతినిధ్యంలోని హాస్యకళ—గాంధిగారికే బట్టబయలు చేయబడినసంగతి ఈవరకేతెలుసుకున్నాం. నిజంగా ప్రాతినిధ్యం, పరిపాలన ఏవిధంగా వుండవలెను! ఈ సమస్యపై సుప్రసిద్ధుడు, ప్రజాతంత్ర వాది పితామహుడులగు జాన్‌స్టువర్టుమిల్ (ఆంగ్లేయుడు) పలికిన వాక్యాలను పరిశీలిస్తే, ఉన్నతమంతులైన ఆంగ్లతత్వజ్ఞులకు, ఆంగ్లపరిపాలక వర్గములకు వారి ఏజంట్లకు చిత్తవృత్తిలోగల తారతమ్యం బోధపడుతుంది.

మిల్ మహాశయుని సందేశం. "పరిపాలనలో పాల్గొనేవారిసంఖ్య అధికమైనంతమాత్రాన, దుష్పరిపాలనలో మార్పురాదు." సిమ్మట, అపసవ్య ప్రాతినిధ్యాన్ని అపహాస్యం చేయడంకోసం ఆయన ఒక "పంచతంత్రం"కథను వివరించాడు.

"ఒకానొకప్పుడు, మృగములలో తిరుగుబాటు రేగింది. పెద్దజంతువులు తమ్మునిశేస్తవని చిన్నవి భయపడినవి. అందుచేత న్యాయశాసనముంచే మృగరాజు పరిపాలించవలెనని, ప్రాతినిధ్యంగల విధానం ద్వారా పాలన జరగవలెననీ అవి కోరినవి. భేష్! బాగానేవుంది! ఐతే ప్రాతినిధ్యం ఇట్లావుంటే బాగుంటుందని ఒక జంబుకరాజం సూచించింది. "జంతుజాలానికి, వివిధ మృగవర్గములకు ప్రత్యేక ప్రాతినిధ్యం వుంటే అందరికీ ప్రతినిధులు మృగరాజ పార్లమెంటులో వున్నట్లవుతుంది," సరే నన్నారు. ఎన్నికలు జరిగినవి.

పెద్దపులివర్గానికి అర్ధురు, చిరుతపులి వర్గానికి అర్ధురు, అర్ధమృగవర్గానికి అర్ధురు, వృకవర్గమునకు అర్ధురు ప్రతినిధులు పార్లమెంటుకు ఎన్నుకోబడిరి.

జంతుజాలమంతటికీ అర్ధురు ప్రతినిధులు ఎన్నుకోబడిరి. ఈ ఆరుగురు గ్రామసింహములైనవి.

పార్లమెంటులో మృగరాజుఆహారం (సివిల్‌లిస్టు) చర్చకువచ్చింది. 1000 మేషములు (గొర్లు) కాంక్షగా కావలెనని ప్రభుత్వంకోరింది. ప్రతిపక్ష నాయకమణి కార్టాలం 999 చాలునని ఘోషించింది. రాజ భోజనానికి తమ అభ్యంతరమేమీ లేదుగాని, మృగమేష భోజనమైతే బాగుండునని ఒక సభ్యుడు సూచించినవి. దీనిపై చాల తర్జనభర్జన జరిగింది. కుక్కలపైబడి తన్నవలెనని పెద్ద జంతువులు సిద్ధమైనవి. కాని మళ్లీ విప్లవం వస్తుందన్న భయంబొప్పున. రాజీజరిగింది! గండం గడిచింది. పోటుకు పెద్దగా 1000 మేషముల ప్రతిపాదనే నెగ్గింది. జంబుకోత్తమునికి 100 చాటల పింఛన్ యధాప్రకారం ముడుతూనే వున్నది. ఇతర టూరి మృగవర్గములకు యధాపలంగా మింగకలిగినన్ని మేకపిల్లలు మింగుడు పడుతూనేవున్నవి."

అందుచేత, ఎవరికో ఒకరికి, దేశభక్తులకు, ప్రముఖులకు, ప్రాతినిధ్యం ఇవ్వంగానే, అది సవ్యమైన ప్రాతినిధ్యంగా పరిగణింపబడదు. పరిపాలనా విధానంలో అంతమాత్రాన మార్పురాదు.

వీరి విహారములను మెచ్చినవారును తప్పించుకొనలేదుగదా!

• • •

వితంతో పాటగాయాలు మాన్పుకొనని పంతం చిన్నారావుగారు, బాలనాగమ్మను అనుభవించాడు చేసిన రామారావుగారు, మానవకృషి - దైవబలం - నమైక్యకానిద్ధి - యేకీకృతంగా ప్రసన్నంగాని కావరి గుప్తగారు, అక్షరాలను అపూట కాపూట అర్ధ ఆకలితో గుక్కుతడిచి, తమ్ము సర్వవిధాల ప్రోత్సహించిన పత్రికల ప్రకటన మొత్తాలు ఎగబెట్టి తసుడునమ్మా అంటూ మళ్లీ తలెత్తుకుని మద్రాసులో బసచెట్టిన నవీన భారత నిర్మాతలు వారు, ఫిలిం లైసెన్సుల కొరకై నానా ప్రయత్నాలు, తీవ్ర కృషిచేస్తున్నారు స్వామీ!

"నిర్వచనాలు"

క్లోజప్:— డైరెక్టర్ గారియొక్క ఇష్టంమీద, కెమేరామేన్ ధర్మమా అని, స్టారుకు ప్రసాదించబడే వరం..................... ఎక్‌స్ట్రాలు తపస్సుచేసి, చేసి పొందే వరప్రసాదం.

రిహార్సల్:— సెట్‌మీద తీయబోయే దానికి ఏమీ సంబంధంలేకుండా, ఏదో లాంఛనం కొరకు నడపబడే తతంగం.

ఆంగిల్:— డైరెక్టరుకు సంబంధంలేకుండా కెమెరామాన్ యేర్పరచే కోణస్థలం.

లేవరేటరీ:— విరోధియైన కెమేరామ్యాన్ తీసిన పిల్మును, అపభ్రంశం చేయడానికి అనువైన ఒక కుట్ర శాలకం.

కంటిన్యూటీ:— మన తెలుగు చిత్రాల్లో అంతగా పాటించనిది. తారలను పక్కింపులకుపూడంచే అదినా దావ సంబంధానికి సరైనమాట.

టెంపో:— ఎడిటర్ చేతిలోని కత్తెరకు బలైపోయే దౌర్భాగ్యపు అవస్థ.

మైక్:— తెలుగు చిత్రాల్లో యాక్టర్ల మొహాలమీద కనబడే నీకకు అపరు పదార్ధం.

మణిన్నీ, కాంచనమాల లాంటి అత్యుత్తమతారల జీవితాలను నాశనంజేసే జీవంలేని అబోరి ఫోకిరి మిషను.

ఎక్‌స్ట్రా:— బ్రతుకు తెరువులేక, సినిమా పేలం వెర్రితో స్టుడియోలోపడి, "పరోపకారార్థ మిదం శరీరం" అనే సిద్ధాంతాన్ని మనోవాక్కాయ కర్మలచే ఆచరణలో పెట్టె అదాగ్యులైన నిర్భాగ్యజన సెంత్రిమూతులు.

• • •

సవరణ

గతవారం చిత్రజగత్‌లో ప్రచురించిన "కాంచనమాల కైరు" అనే వ్యాసం పొరబాటున మా సినిమా ఎడిటర్ "టార్చి" పేరున పడింది! అది వ్రాసినవారు శ్రీ పేకేటి శివరాం గారు యీ సవరణ పాఠకులు గమనింప కోర్తాము. శ్రీ శివరామంగారి పొరపాటు మన్నిస్తారని నమ్మకం.

—జ. రై. సం.

జమీన్‌రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్ధ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

ఈశ్వర్సు రత్నపురుష లేహ్యం బలము, యౌవనముకు (అన్నిషాపులలోను)

గుడ్‌లక్కు సుఖవిరేచన బిళ్లలు
వాంతి వికారము లేకయే మలకోశమును శుభ్రపరచును. అజీర్ణము, కడుపులో నొప్పి పేగులు అరచుట, మలబద్ధకము హరించి విరేచనము జారీచేయును. పత్యములేదు.
1, 2 బిళ్ళలు, పెద్దవారికి. ½, 1 చిన్నవారికి.
సిద్ధా ఫార్మసీ, తెనాలి,
ప్రొ॥ జ. వి. రావు. పెందెర్లపాలెం.

చిత్రజగత్

ఫిలిం చేంబరువారు "రాజా" చిత్రపటానిష్కరణ మొనర్చి చరితార్థులైరి.

• • •

ధర్మపత్నీ వియోగులు దర్శక నాగభూషణం గారికి మా సానుభూతి—

• • •

"తహశీల్‌దార్" ప్రయాణ సన్నాహం జోరుగా వున్నది. బలిజేపల్లి, నారాయణరావు, భానుమతి, కమలా కోట్నీస్ పరివేష్టింప రావుజీ సారధ్యంతో పద్మనాభశాస్త్రి సంగీతంతో ప్రయాణ భేరి మ్రోగుచున్నది.

• • •

జయమ్మ, భానుమతి, నాగయ్యలు పరివేష్టింప రెడ్డిగారి రధి రోదకత్వం, ఒగిరాలవారి మధురగీతి సముద్రాలవారి తీపిమాటలు, శివరావుగారి హాస్యంతో స్వర్గసీమ క్రిందికి దిగి మనముందరికే వస్తున్నది.

• • •

బలరామయ్యగారు రథం నడుపుతుంటే తీగల పెంకకేళ్వప్ప, ఆరుపుకవులు గాయిసీమణి, నెల్లూరు రావు, కమలా దేవి, నాగేశ్వరరావులు ఆసీనులై కవి శాకాసిరి ప్రియభాషణలతో దైతవారి పాటలతో ప్రబలిన సంగీతారావంతో "శ్రీరామజనన" పురిటి మందిరానకు నడుస్తున్నది రథం

• • •

వ్రాతలో సరిసమానం లేదని డంకా మ్రోగింపు, దర్శకత్వంలో అసమాన మని చిత్రవువాక్కు, పూర్వజన్మంలో పిఠీనాటకం వెలయించిన పాపం బాపుకోనో అన్నట్లు కృష్ణవేణుల కటాక్ష వీక్షణలకు లోనుగాని గోకినాథుని పేక్మీకరణం, గాలిలో విరిసిపై అలాపించే సంగీతధ్వనితో ప్రభుని ఆస్థానం కోలాయమానంగా వెలుగుచున్నది.

• • •

జమీన్‌లో "పాదుకా పట్టాభిషేకం", నరకృత్తులు అర్లంకి, వి. యస్. ఆర్. బందా, కన్నాంబ, పుష్పవల్లి, మొదలగు A to Z వరకుగల అంతఃపుర పరివారము. వి. యస్. ఆర్. శంఖధ్వనితో, నాగభూషణుని ఆధ్వర్యాన కోలాహలం.

• • •

"మాయలోకం"లో సారధివారి అంతకోద్యానం అప్పట వి. యస్. ఆర్. భానుమతి, కమలాదేవి మున్నగువారి సమావేశం. రామబ్రహ్మంగారి విందు పేరోలగంలో గాలి పెంచల నరసింహరావు సంగీత వినోదం (యూమాటు ఇంగ్లీసు ట్యూన్సు లేవులేండి) మద్రాసు పీడి ఒర్దపడ. ఇదీ స్వప్నకథా వృత్తాంత విధానం. ఆ అవ్యక్త కవితా మధురాలాపంమాత్రం ఎవరిదో అస్పష్టం.

• • •

స్టార్ కంబైన్సు సమాచారం నిశ్శబ్దంగా, పిరామయంగా, నిర్లిప్తంగా, నిగూఢంగావుంది. యేమీ తెలియడంలేదు.

• • •

"వాల్మీకి" ఆశ్రమంలో (పూర్వపు)నాలనరస్వతి (యిప్పుడు ప్రౌఢ అయిందిలేండి) తిరుగాడుచున్నది! మణీ, దర్శకుని కీవితో నిలబడియున్నాడు. వేదనాదం శ్రవణపేయంగా వినబడుచున్నది జయభారత్‌లో.

• • •

"త్యాగయ్య" గారి నాగయ్య, కాదు, నాగయ్యగారి 'త్యాగయ్య' పైవారంనుంచి భానుమతి, జయమ్మలు పరివేష్టింప 'లావణ్యారాము'ని సన్నిధికి వెడలనున్నాడు.

• • •

కృష్ణవేణి ద్వంద్వ పాత్రల చిత్రవృత్త మేమిటో అద్భుతంగా వినిపిస్తున్నది. ప్రకాష్ డైరెక్షను, దివకరు సంగీతధ్వని, కొటసీస్ కెమెరా చలానీమాత్రం డంకా బజాయిస్తూన్నవి.

• • •

అంతా ఆంధ్రత్వం:— వై జయంతీవారి చిత్రానికి కవి, దర్శకుడు, నటకులు, బొద్యాసరు, ఆంధ్రులే గాక 'జకనీమియన్స్వూరా' ఆంధ్రులేనట. ఇందులోనే ది. వి సుబ్బారావుగారి పాత్రధారణగూడ.

• • •

ఒక్కొక్కప్పుడు అమృతహస్తంగూడ దగ్ధహస్తంగా మారుతుంది.

అనన్యసామాన్య చిత్రకళా ప్రతిభా సమన్వితుడు హెచ్. యమ్. రెడ్డిగారు స్వర్గాన్నుంచి భూలోకానికి సర్దాగా అప్పట్లు మైసూరునుండి మళ్లీ మద్రాసుకు చేరినట్లు దుర్వార్త. "అమృత హస్త" సిస్టరైజ్ ఆగ్వారుపేట ఆంధ్రా హాలివుడ్‌లో తీవ్రకృషి.

Printer, Publisher, & Editor: N. V, Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari S t., Nellore(S.I).